RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి : 11 | సంచిక : 318 | పేజీలు : 7 | వెల: రూ : 2 | మంగళవారం , 9- ఏప్రిల్ 2024

## ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ 2024కు దరఖాస్తులు ఆహ్వానం.




న్యూఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో (సెంట్రల్ యూనివర్సిటీ) రెసిడెన్షియల్ కోచింగ్ అకాడమీ, సెంటర్ ఫర్ కోచింగ్ అండ్ కెరీర్ ప్లానింగ్ 2024-25 విద్యాసంవత్సరానికి గానూ యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ 2024 ప్రిలిమినరీ కమ్ మెయిన్స్ పరీక్షకు ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు దరఖాస్తులు కోరుతోంది. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో జూన్ 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష ద్వారా ఉచిత శిక్షణకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి ఉచిత శిక్షణతోపాటు ఉచిత వసతి సదుపాయం కూడా కల్పిస్తారు. ఉచిత సివిల్ సర్వీసెస్ 2025 కోచింగ్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పినిసరిగా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

## ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి : సీఎస్ శాంతికుమారి



హైదరాబాద్ : మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో మూసీ పరివాహక ప్రాంతాన్ని వేగంగా అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 24వ బోర్డు సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్ట్‌పై పెట్టుబడిదారులు, వాటాదారుల విశ్వాసాన్ని పెంచడానికి కొన్ని ప్రాజెక్టులను గుర్తించాలని అధికారులకు ఆమె సూచించారు. నిపుణుల కమిటీ, సలహా కమిటీల ఏర్పాటుపై నిర్దిష్ట ఉత్తర్వులతో రావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఆమ్రపాలి ప్రాజెక్ట్ అంశాలను వివరించారు. ఆగస్టు నెలాఖరులోగా మాస్టర్ ప్లాన్ ముసాయిదా సిద్ధమవుతుందని ఆమె చెప్పారు. అనేక ప్రైవేట్ సంస్థలు ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిని కనబరుస్తున్నాయని ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ తెలిపారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా ఉస్మాన్‌సాగర్ డ్యామ్ డౌన్‌స్ట్రీమ్ పాయింట్ నుంచి గౌరెల్లి సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు వరకు, హిమాయత్‌సాగర్ డ్యామ్ డౌన్‌స్ట్రీమ్ పాయింట్ నుంచి బాపూఘాట్‌లో సంగమం పాయింట్ వరకు 55 కిలోమీటర్ల మేర మూసీ నది విస్తరణ ప్రతిపాదనపై బోర్డు చర్చించింది. నగరంలోని మూసీ నది చుట్టూ ఉన్న వారసత్వ కట్టడాల రక్షణ, పునరుద్ధరణ, అభివృద్ధి ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవాలని కూడా బోర్డు నిర్ణయించింది. ఈ సమావేశంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు సుదర్శన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హైలైట్స్

### రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..



**ఉక్కపోత భరించలేకపోతున్న జనం..**

ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతుంది. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతం సింగరేణి అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. వడ దెబ్బ బాధితులు పెరుగుతున్నారు. చిన్నారులు, వృద్ధులు తట్టుకోలేకపోతున్నారు. ఇప్పుడే వడగాలుల తీవ్రత పెరుగుతుంది. దీంతో జనం ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా పెరిగిన ఎండల కారణంగా.. వ్యవసాయ పనులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండలు దంచికొడుతున్నాయి. 20 రోజుల నుంచి బయటకు రావాలంటే జనం భయపడుతున్నారు. ఉదయం 7 గంటల నుంచే.. భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. ముఖ్యంగా వడగాలులు తీవ్ర ఇబ్బంది పెడుతున్నాయి. పది నిమిషాలు బయటకు వస్తే.. అస్వస్థతకు గురవుతున్నారు. వడ దెబ్బతో మంచం పడుతున్నారు. పెరిగిన ఎండల కారణంగా వ్యవసాయం చేసుకోలేని పరిస్థితి. కూలీలు వ్యవసాయ పనులకు వెళ్లాలంటే భయపడుతున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు కూడా పని చేయాలంటే భయపడుతున్నారు. అదే విధంగా సింగరేణి నిప్పుల కొలిమిలా తయారైంది. పెరిగిన ఎండల కారణంగా గనుల్లో పనులకు దిగాలంటే కార్మికులు భయపడుతున్నారు. ఈసారి ఎండల మరింత పెరిగే అవకాశం ఉ ందని వాతవరణ శాఖ అధికారులు అంటున్నారు. అయితే పెరిగిన ఎండల కారణంగా ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. నెల రోజుల క్రితం వడగండ్ల వాన, ఆకాల వర్షాలు కురిశాయి. తరువాత ఒక్కసారి ఎండ తీవ్రత పెరిగింది. ఎండతో పాటు ఉక్కబోత భరించలేకపోతున్నారు నగరవాసులు. ఈ వారం రోజుల నుంచి ఎండలు పెరిగిపోతున్నాయని స్థానికులు

## మండలాల వారీగా కాంగ్రెస్ నేతలతో సీఎం రేవంత్ సమీక్ష..

### భారీ మెజార్టీయే లక్ష్యంగా దిశానిర్ధేశం

వాస్తవ తెలంగాణ న్యూస్ : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను 14 సీట్లలో గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందుకు తగ్గట్టుగానే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు, శ్రేణులకు కీలక సూచనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటుపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పరిధిలోనే ఉండటంతో.. కొడంగల్‌లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తీసుకురావడంపై దృష్టి సారించారు. సోమవారం (ఏప్రిల్ 8) మండలాలవారీగా కాంగ్రెస్ నేతలతో సమీక్ష నిర్వహిస్తున్నారు. నేతలకు, కార్యకర్తలకు ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహాలపై దిశానిర్ధేశం చేశారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ తరపున మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఇక బీజేపీ తరపున మాజీమంత్రి డీకే అరుణ బరిలో ఉన్నారు. కచ్చితంగా ఈసారి ఎంపీగా గెలవాలని భావిస్తున్న డీకే అరుణ.. ఇందుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి మరోసారి ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. మూడు పార్టీలకు మహబూబ్‌నగర్‌లో పట్టు ఉండటంతో.. ఇక్కడ త్రిముఖ పోటీ ఉండొచ్చనే ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధించడంపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి పెట్టారు.



## మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆ ఫైల్‌పైనే తొలి సంతకం..

## సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు..



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీలో ప్రచారపర్వం జోరందుకుంది. మేమంతా సిద్దం యాత్రలో భాగంగా సీఎం జగన్ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పర్యటించారు. వెంకటాచలంపల్లిలో పెన్షనర్లతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారాయన జనంలో జగన్%ా% జగన్‌తో జనం%ా% సీఎం జగన్ ప్రచారపర్వంతో మేమంతా సిద్ధం బస్సుయాత్ర వైసీపీలో జోష్‌ను పెంచింది. ప్రకాశం జిల్లా వెంకటాచలంపల్లిలో పెన్షన్ లబ్దిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం జగన్. ఇంటింటికి సంక్షేమ పథకాలు అందాయంటూ పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు. నువ్వే కావాలి..మళ్లీ నువ్వే రావాలంటూ నినాదాలు చేశారు. అవ్వతాతల కళ్లలో ఆనందం చూడ్డమే తమ లక్ష్యమన్నారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామన్నారు సీఎం జగన్. కుల,మత, పార్టీలకు అతీతంగా గడప గడపకు పెన్షన్లు అందించిన ఘనత వైసీపీదన్నారు. నెలకు రూ. 2 వేల కోట్లు పెన్షన్లకే కేటాయిస్తున్నామన్నారు. చెప్పానంటే కచ్చితంగా చేసి చూపిస్తానన్నారు. చంద్రబాబు, కూటమి నేతల తరహాలో అబద్దాలు చెప్పడం తనకు రాదన్నారు సీఎం జగన్. అందరి ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్ వ్యవస్థపైనే తొలి సంతకం పెడతామన్నారు సీఎం జగన్. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి మేమంతా సిద్దం యాత్ర పల్నాడు జిల్లాలోకి ప్రవేశించింది. వినుకొండలో వైసీపీ శ్రేణులు, ప్రజలు సీఎం జగన్‌కు ఘనస్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం గంటావారిపాలెంలో బస చేస్తా-రు.

## ఉగాది 2024 :

### ఏప్రిల్ 9న ఉగాది పండుగ.



**తెలుగువారి నూతన సంవత్సరం పేరు క్రోధి నామ సంవత్సరం. క్రోధి అనే పదానికి 'కోపం కలిగించేది' అని అర్థం.**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :పంచాంగం ప్రకారం ప్రతి ఉగాదికి ఉగాది 2024) ఒక్కో పేరు ఉంటుంది. 'యుగాది' 'ఆది' అనే పదాలు కలిసి ఉగాది అనే పదం ఏర్పడింది. యుగం అంటే వయస్సు , ఆది అంటే ప్రారంభం అని అర్థం. మహారాష్ట్రలో ఉగాది పండుగను 'గుడి పడ్వా' పేరుతో జరుపుకుంటారు. ఈ పండుగను బెంగాలీలు "పోయిలా భైశాఖ్", సిక్కులు "వైశాఖీ", మలయాళీలు "విషు" అనే పేరుతో సెలబ్రేట్ చేసుకుంటారు. పండుగ విశేషాలివీ మత్స్యావతారం ధరించిన విష్ణుమూర్తి సోమకుని సంహరించి వేదాలను తిరిగి బ్రహ్మకు అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచర-ణలోకి వచ్చిందని అంటారు. బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్ర మాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడని చెబుతారు. కాలగణనాన్ని గ్రహ, నక్షత్ర, ఋతు, మాస, వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఈనాడు ప్రవర్తింప చేశాడన్నది పెద్దల భావన. శ్రీరాముడు, విక్రమాదిత్యుడు, శాలివాహనుడు రాజ్యాధికారం స్వీకరించి పట్టాభిషిక్తులైన రోజు కూడా ఉగాదే. ఉగాది టైంలోనే వసంత ఋతువు కూడా మొదలవుతుంది. కొత్త జీవితానికి గుర్తుగా ఉగాది పండుగను జరుపుకొంటారు. ఉగాది పండుగ రోజున కొత్త పనులు మొదలుపెడుతుంటారు. బంగారం, కొత్త వస్తువులు, కొత్త వాహనాలు, కొత్త ఇళ్లు లాంటివి కొంటారు. కొత్త వ్యాపారానికి కూడా శుభతరుణంగా భావిస్తారు. ఉగాది పండుగ రోజున పులిహోర, పా-యసం, బొబ్బట్లు అనేవి ఫేమస్ ఫుడ్ ఐటమ్స్. కొత్తమామిడి కాయలు, వేపపువ్వు, బెల్లం, పులుపు, కారం ఇలా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పండుగ వేళ తయారు చేస్తారు. ఉగాది రోజున పంచాంగ శ్రవణం వింటే మంచిదని పెద్దలు చెబుతారు. ఆదాయ వ్యయాలు, రాజ పూజ్య అవమానాలు, కందాయ ఫలాలు, రాశి ఫలాలు తెలియజెప్పే పంచాంగం వినటం ఆనవాయితీ.

## ప్రజల జీవితాల్లో ఈ ఉగాది వసంతం నింపాలి : కేసీఆర్



హైదరాబాద్ : రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపి, క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా దీవించాలని ప్రకృతిమాతను కేసీఆర్ ప్రార్థించారు. ఉగాది నుంచి కాలచక్రం తిరిగి మొదలవుతుంది. చెట్లు చిగురిస్తూ ప్రకృతిలో నూతనోత్తేజం నెలకొంటుంది. వ్యవసాయ పనులను రైతన్నలు ఉగాది నుంచే ప్రారంభిస్తారు. అందుకే ఉగాదిని వ్యవసాయ నామ సంవత్సరంగా పిలుచుకుంటాం అని కేసీఆర్ పేర్కొన్నారు.

## సీఎం కేజ్రీవాల్ పిటిషన్‌పై ఈరోజు ఢిల్లీ హైకోర్టు తీర్పు..




మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం తీర్పు వెలువరించనుంది. జస్టిస్ స్వర్ణకాంత శర్మ మధ్యాహ్నం 2.30 గంటలకు కేసును విచారించనున్నారు. అరెస్టును సవాల్ చేస్తూ ఈడీ, కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల కోర్టు విచారణ జరిపింది, ఈడీ, కేజ్రీవాల్ తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. జస్టిస్ స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వ్ చేశారు. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ ఈడీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికల సమయంలో అరెస్టు చేసేందుకు సాక్షుల నుంచి బలవంతంగా వాంగ్మూలాలను సేకరించారని.. తన అరెస్టు చట్టవిరుద్ధమని కేజ్రీవాల్ ఆరోపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్‌లో పెట్టింది.

# కాలభైరవ ఆలయాన్ని దర్శించుకున్న ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



- సొంత ఖర్చుతో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన స-



ునీత మహేందర్ రెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 8( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ భగాయత్ లోని కాలభైరవ ఆలయాన్ని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం అమావాస్యను పురస్కరించుకొని కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి ,రజిత ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సునీత మహేందర్ రెడ్డి ఆలయం వద్ద తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కమ్మ లక్ష్మణ్,బజార్ జగనాథ్ గౌడ్,ఈగ సంతోష్,బాకారం లక్ష్మణ్,తెల్కలమోహన్ రెడ్డి,షామిర్పేట్ వినోద్ రెడ్డి,బొట్టు వెంకటేష్ ముదిరాజ్, పొట్లూరి ఉపేందర్,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,వర్కలా మదన్ గౌడ్,ఆకారపు అరుణ్ పటేల్,అఘం రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగుల అనీల్ కుమార్,సుంకు శేఖర్ రెడ్డి,జనగాం రామకృష్ణ,మంద మురళీ కృష్ణ రెడ్డి,ఆల్వాల్ భాస్కర్,తుమ్మల దేవి రెడ్డి, రెడ్డి,తుమ్మల రాజేందర్ రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్,భూత్కూర్ రాజు, సునీత గారు,పాలడుగు లక్ష్మణ్,బజార్ నవీన్ గౌడ్,నల్లవెల్లి మహేందర్, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి,జిత్తు రెడ్డి, నక్క శివ, బాబు,తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, ఏప్రిల్ 8 (వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి,కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి , గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,శ్రీనివాస్ రెడ్డి, గోల్లురి అంజయ్య డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నేతలు,ఉద్యమ కారులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంటులో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. భారీ మెజారిటీతో బీఆర్ఎస్ గెలుపొంది చరిత్ర సృష్టిస్తామని వెల్లడించారు. కష్టపడి పని చేసి.. మల్కాజిగిరిని కేసీఆర్, కేటీఆర్ లకు గిఫ్ట్ గా ఇద్దామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వెల్లడించారు.బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేద్దామని స్పష్టం చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో విజయం కోసం సోషల్ మీడియా విస్తృతంగా పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు.ఎన్నికల ప్రచార షెడ్యూలుపై త్వరలోనే ప్రణాళికలు చేసుకుందామని నాయకులకు కార్యకర్తలకు సూచించారు.మనకు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం మల్కాజ్గిరి పార్లమెంటు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశా-రు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు మల్కాజిగిరి ప్రజలకు తెలియదని స్పష్టం చేశారు. జాతీయ పార్టీల వల్ల తెలంగాణ అభివృద్ధి శూన్యమని వెల్లడించారు.



# శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో ప్రత్యేక పూజలు,అన్న ప్రసాద వితరణ



ఉప్పల్, ఏప్రిల్ 8 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో ఫల్గుణ మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ, శ్రీ విశ్వకర్మ భగవానుని మహా హారతి ఫడి పూజా అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,బిక్ష పతి,రాజ్ గొపాల్, మధు,పల్లెర్ల గోపి,చోల్లేటి బ్రహ్మ చారి,పురుషోత్తం,శ్రీనివాస్, శ్రీధర్,రాజ మల్లేశ్ చారి, గౌతమ్,శమిర్ పేట హనుమంతు రెడ్డి,అనిల్ రెడ్డి,రాం ప్రకాష్,రాజు నేత,,తురయి దాస్,సోమయ్య చారి,రమేష్ చారి,పాపి రెడ్డి,గుముడెల్లి క్రిష్ణ,గొరిగె వెంకటేశ్, పునేంధర్,జజుల నగేష్ గౌడ్, సంతొష్,సాయి,తీగ విఠల్ రావు,నర్సింగ్ రావు,మల్లేశ్,సుత్తి రెడ్డి,మినంపల్లి మురళీ,పాపయ్య గౌడ్,శివ కుమార్, అంజిరెడ్డి,కృష్ణ,చారి,శ్రీనివాస్ రావు, బాల్ రాజు, కృష్ణ,మొహన్,క్రిష్ణ రెడ్డి,పసుపు నెటి రమేష్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,సంతోష్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# తెలుగు ప్రజలందరికీ క్రోది నామ సంవత్సర శుభాకాంక్షలు: బన్నాల గీతా ప్రవీణ్



చిలుకా నగర్, ఏప్రిల్ 8 ( వాస్తవ తెలంగాణ): తెలుగువారి సంవత్సరాది ఉగాది సందర్భంగా దేశ విదేశాల్లోని తెలుగువారందరికీ క్రోది నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో ఉషస్సులు నింపాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు , కార్పొరేటర్ బండాల గీత ప్రవీణ్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించేలా శుభాలు కల్పించాలి.మన పండుగలు తెలుగు సంప్రదాయాలు, ఆచార సంస్కృతులతో అనుసంధానమై ఉండాలని, తెలుగువారి అస్తిత్వానికి చిరునామాగా నిలిచే వ్యవసాయ రంగం మరింత పురోభివృద్ధి సాధించాలని బన్నాల గీతా ప్రవీణ్ ఆకాంక్షించారు.

# ఉప్పల్ కాలా భైరవ స్వామి ని దర్శించుకున్న కార్పొరేటర్ , జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ నెంబర్ బన్నాల గీత ప్రవీణ్





చిలుకా నగర్, ఏప్రిల్ 8 ( వాస్తవ తెలంగాణ ):అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ కాలభైరవ స్వామి ఆలయంలో సోమవారం జిహెచ్ఎంసి కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు బన్నాల దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బన్నాల మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతోటి ఉండాలని సకాలంలో వర్షాలు పడి ప్రజలకు , ముఖ్యంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆకుల మహేందర్, ఈగ సంతోష్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు షామీర్పేట్ వినోద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సురభి వాణి ని కలిసిన రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజిని



ఉప్పల్, ఏప్రిల్ 8 (వాస్తవ తెలంగాణ ): ఎమ్మెల్సీ సురభి వాణి దేవి ని మర్యాదపూర్వకంగా సోమవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రజిత రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రజిని రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# ఈటల రాజేందర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**-హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు కక్కిరేణి హరీష్ పిలుపు**



**హబ్సిగూడ, ఏప్రిల్ 8 ( వాస్తవ తెలంగాణ ):** భారతీయ జనతా పార్టీ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డివిజన్లోని అన్ని బూత్ లకు బూత్ అధ్యక్షుడు కోఆర్డినేటర్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కక్కిరిని హరీష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి అభ్యర్థి ఈటెల రాజేందర్ ని పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధానమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి,చింతకింది ప్రవీణ్, పెంటపల్లి వెంకన్న, లక్ష్మణ్ ,పడతియా నాయక్, రాజు నాయక్ ,రమేష్ నాయక్ ,జిల్లా శ్రీనివాస్ ,సోమ శ్రీనివాస్, పూల కృష్ణ, అల్కాపురి సురేష్, హరిబాబు ,రాగి లతా వెంకటరెడ్డి ,సాదినేని గీత పుచ్చల అశోక్ ,ముశిగంపల శివ గౌడ్, అరవింద్, గోపాలకృష్ణ ,సచిన్ మహేష్ ,యెన్నం సాయి, ,గాజుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు



# మత సామరస్యాన్ని చాటుతున్న ఇఫ్తార్ విందు

**పి. ఎన్. పల్లి లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన గిన్నె వెంకటేశ్వ-ర్లు (చిన్నయ్య )**



మర్రిపాడు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):భిన్న మతాలకు, కులాలకు భారతదేశం పుట్టినిల్లు. మన దేశంలో మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచే సంఘటనలు కోకొల్లలు.అలాగే కులాలు, మతాలకు అతీతంగా ముందుకు వచ్చి రంజాన్ సందర్భంగా ఉపవాసం దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. ఈ సందర్భంగా మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి గ్రామంలో రంజాన్ సందర్భంగా కఠిన 'రోజ'" ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులు కు సదరు గ్రామానికి చెందిన గిన్నె వెంకటేశ్వర్లు (చిన్నయ్య ) ఘనంగా ఇస్తార్ విందు ఏర్పాటు చేసారు ఉపవాసం చేస్తున్న ముస్లిం సోదరలకు ఇస్తార్ విందు ఏర్పాటు చెయడం పై గిన్నె వెంకటేశ్వర్లు (చిన్నయ్య )కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా ప్రత్యేక ప్రార్థనలు, కఠిన 'రోజు ఉపవాస దీక్షలు,దానధర్మాలు ఆధ్యాత్మిక సందేశాలతో రంజాన్ మాసం సాగుతుంది. మహమ్మద్ ప్రవక్త ప్రస్తావించిన ప్రకారం ఉపవాస దీక్షలతో ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, క్రమశిక్షణ, సహనం, ధాతృత్వం, పవిత్ర జీవనం, ఆర్థిక సమానత్వం, సం-ఘమానవ సౌభ్రాతృత్వం కచితర ఉత్తమ గుణాలు అలవడతాయని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. చెడు కార్యాలు, అన్యాయం, అధర్మం మనసులోకి రానివ్వకుండా పాప క్రియల నుంచి దూరంగా ఉంటూ 'అల్లాహ్' స్మరణ చేస్తూ తనకు తాను అంతర్గతంగా ఆత్మ ప్రక్షాళన చేసుకోవడమే. రంజాన్ మాస ప్రత్యేకతని కొనియాడారు. పడమటి నాయుడు పల్లి గ్రామంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన గిన్నె వెంకటేశ్వర్లు (చిన్నయ్య ) కు అల్లాహ్ దీవెనలు ఎల్లపుడు ఉండాలని కోరుకుంటూ వారికి ప్రత్యేక ధన్యవాదా తెలియజేసారు. ఇస్తార్ విందులో రాంతుల్లా ,రఫీ, ముజామిల్, మహబూబ్ బాష, సాహుల్, సద్దాం, లాంద్ బాషా ముస్లిమ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి చెరువు స్థలాల కబ్జా పట్టించుకోని అధికారులు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని లాల్ సాబ్ గడ్డలోని రిక్షా కాలనీ మహబూబా సాగర్ స్థలం అన్యాక్రాంతం అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. సుమారు 1000 గజాల స్థలంలో అక్రమార్కులు కబ్జా చేసి షెల్టర్ నిర్మిస్తున్నారు అయినా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇలాంటి చెరువు కుట్టలు సంగారెడ్డిలో మహబూబ్ సాగర్ చెరువులో చాలావరకు చేశారని అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు తెలిపారు. ఇలాంటి చెరులను స్థలం కబ్జా చేస్తున్న అధికారులకు పట్టదని అసలు అధికారులు ఉన్నట్టా లేనట్టా అని ప్రశ్నిస్తున్నారు.



# సంగారెడ్డి జిల్లా మినీ ఇండియా పటాన్చెరువు పైనే మూడు పార్టీల దృష్టి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి జిల్లాలో మినీ ఇండియా పేరు పొందిన పటాన్చెరువు నియోజకవర్గం పై అన్ని పార్టీల దృష్టి పడింది. 3 లక్షల పైచిలుకు ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో విభిన్న రకాల ప్రజలు ఉన్నారు. పటాన్చెరులో అత్యధిక ఓట్లు వస్తే గెలుపు సులువు అనేది ధీమాలో పార్టీలు ఉన్నాయి దీంతో అన్ని పార్టీలు ఈ ప్రాంతంలో పోకోస్పెట్టాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి నీలం మధు ముదిరాజ్ సంఘం తరపున ఓట్లు ఎక్కువగా అడుగుతున్నారు. అదేవిధంగా బిజెపి పార్టీ తరపున మాధవనేని రఘునందన్ రావు సెంట్రల్ పార్టీలో బిజెపి వస్తుంది ఇక్కడ కూడా పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి అభ్యర్థిని గెలిపించాలని రంగం సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నుంచి వెంకట్రాంరెడ్డి పటాన్చెరువు మండలానికి సన్నిహితంగా ఉన్నారని సామాజిక వర్గానికి రెడ్డి వర్గాలకు కలుపుకొని పోతూ ఓట్లను కొల్లగొట్టాలని చూస్తున్నారు. మరి ఈ మూడు పార్టీలలో ప్రతినిధి వహిస్తున్న పార్లమెంట్ అభ్యర్థులకు పటాన్చెరు గెలుపు ముఖ్యమని తెలుపుతున్నారు.

# సంగా రెడ్డిలో పేదల ఇళ్లను కూల్చివేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి లోని ఎర్రగుంటలో పేదల ఇళ్లను కూల్చివేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం ఏరియా కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి లోని పేదల ఇళ్లను కూల్చేసిన స్థలాన్ని పరిశీలించారు ఆయన మాట్లాడుతూ పేదల గుడిసెలు వేసుకుంటే అధికారులు కూల్చివేయడం దుర్మార్గమని చెప్పారు. పేదవారందరూ కూలి పని చేసుకునే వారు కాబట్టి వాళ్లకు ఇంటి జాగాలు గవర్నమెంట్ ఇస్తే బాగుంటుందని ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# సంగారెడ్డికి చేరిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :జాతీయ మాల మానాడు ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సంగారెడ్డి పట్టణానికి చేరుకున్నది. పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ. మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాస్తే ఇతర నాయకులు కుట్ర పన్నుతున్నారని తెలిపారు వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం వేరే వేరే మాటలు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేయలని చూస్తున్నారని తెలిపారు. అలాంటప్పుడు మాలలు అందరూ ఐక్యంగా ఉండి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. మాల మానాడు చేపట్టిన యాత్ర ఒకటే కులానికి కాకుండా దళిత పూజ అందరికీ వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నటువంటి రాజ్యాంగ పరిరక్షణ కోసమని సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు గొట్టేముక్కల పద్మారావుతో పట్నం మహేందర్ రెడ్డి భేటీ

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం లో సోమవారం ఉదయం సీనియర్ నాయకులు గొట్టుముక్కల పద్మారావు తో భేటీ అయిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి రెడ్డి . ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా పద్మారావును ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి గొట్టుముక్కల పద్మారావు సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, భేటీలో భాగంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలు, జరుగుతున్న పరిణామాలపై సుధీర్ఘంగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి , సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ , మేకల మైఖేల్ , మహిళా నాయకురాలు దుర్గారాణి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గెలిచే వరకు వెన్నంటే ఉంటాము నీలం మధుకు నాయకుల భరోసా

**యువ నేత నీలం మధు ని కలుస్తున్న ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు. ఉదయం నుంచే చిట్కుల్ ఎంపీ క్యాంప్ ఆఫీస్ కు నాయకుల రాక**

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా బరిలో నిలిచిన యువ నేత నీలం మధు ముదిరాజ్ గారిని పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. చిట్కుల్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయానికి ఉదయం నుంచే పెద్ద ఎత్తున నాయకులు చేరుకొని నీలం మధు ముదిరాజ్ ని కలిసి ఆప్యాయంగా పలకరిస్తున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన నేతలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో క్యాంప్ ఆఫీస్ కు చేరుకొని నీలం మధు ని కలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కాంగ్రెస్ అధిష్టానం జన బలం ఉన్న యువ నేతకు అరుదైన అవకాశాన్ని ఇచ్చిందని అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల్లో తామంతా నీ వెంటే ఉండి, గెలిపించుకుని తీరుతామని నీలం మదుకు కి భరోసా ఇస్తున్నారు. ఎన్నికల సందర్భంగా తమతమ ప్రాంతాలలో మిగతా పార్టీల కంటే కూడా ముందుకు ఎలా వెళ్లాలో అన్న దానిపై కూడా నీలం మధు కి



వివరిస్తున్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు గ్రామ గ్రామానా ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతామని ముఖ్య నేతలు, కార్యకర్తలు నీలం మధు గారికి హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా నీలం మధు ని శాలువాలతో సన్మానించి, సంఘీభావం తెలుపుతున్నారు.

# దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్న బిజెపి

**-మతోన్మాద బిజెపి అసత్య ప్రచారాలను ప్రజలకు వివరిస్తాం.**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం,సిపిఐ జిల్లా కార్యదర్శి ఖాలేక్.**

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ //బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఖాలేక్ లు అన్నారు .సోమవారం నర్సాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో వామపక్షాల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో లేనిపోని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. వారి అసత్యపు ప్రచారాలను వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలపై అకారణంగా ఈడి పేరట దాడులు చేయిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద శక్తులకు ఓట్లు వేయకుండా లౌకిక,ప్రజాస్వామ్య శక్తులకు ఓట్లువేసి గెలిపించాలన్నారు .దేశంలో మతోన్మాద బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని లూటీ చేస్తూ, దేశ సంపద పూర్తిగా కార్పొరేట్ వ్యక్తులకు దారాదతం చేస్తుందని విమర్శించారు. మూడ విశ్వాసాలు, అప్రజాస్వామికంగా పరిపాలన చేస్తూ దేశని బ్రస్తుపట్టిస్తుందని మండిపడ్డారు.



అధికారంలోకి వస్తే నల్లధనం బయటకు తీసి ప్రజలకు పంచుతామని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలుపరచలేదన్నారు. దేశంలో రాజకీయ అవసరాలకోసం మత కలోలలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ది పొందుతుందని వారు అన్నారు. భారత దేశం భినత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో మతోన్మాద శక్తులను ఒడించల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. దేశం కోసం ప్రజలకోసం నిరంతరం పనిచేస్తున్న లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం నాయకులు రాజగౌడ్, మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు, మల్లేశం, నందం, స్వామి, నాగమణి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ పై పర్యావరణ ప్రేమికుడు రవీందర్ అవగాహన



**నీటి సంరక్షణ పై విద్యార్థుల చే ప్రతిజ్ఞ**

కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా నార్త్ సిటీ స్కూల్ లో నీటి సంరక్షణ అవగాహన పై విద్యార్థులకు వివరించారు, వేసవికాలంలో నీటి కొరత ఉండకూడదు, హైదరాబాదు మరో బెంగుళూరు కాకూడదు అనే సదుద్దేశంతో నీటి పొదుపు పై అవగాహన కల్పిస్తూ, నీటి సంరక్షణ పై విద్యార్థులు చే ప్రతిజ్ఞ ప్రమాణం మరియు వేసవి సెలవుల్లో తమ పిల్లలను జలాశయకు గాని,కాలువ గట్టుకు కాని చెరువుల వద్దకు పంపము జాగ్రత్తగా చేసుకుంటామని తల్లిదండ్రులు చే ప్రమాణం చేయుంచిన సామాజిక కార్యకర్త ,పర్యావరణ ప్రేమికుడు రవీందర్.రాబోవు తరాలకు నీటి కొరత ఉండకూడదు, నీటి ని ఎలా ఉపయోగించాలో తెలుపుతూ బట్టలు ఉతికిన నీరు ను బాత్ రూమ్ లో ,,,అంట్లు తోమిన నీటిని చెట్ల కు వాడాలి అని సూరారం లోని నార్త్ సిటీ స్కూల్ విద్యార్థుల చే వర్షపు నీటిని పొదుపు ఎలా చేయాలనే విధంగా విద్యార్థులకు విషయంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.అలాగే వేసవి సెలవుల్లో తమ పిల్లలను చెరువులు దగ్గరకు పంపమని తల్లిదండ్రులు చే ప్రమాణం చేయించారు. దీనిని విద్యార్థులంతా అవగాహన చేసుకున్న తదుపరి భవిష్యత్తులో నీటిని వృధా చేయమని ప్రమాణం చేసారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్, స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో వేడుకలు

సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి మండలం పసలవాది గ్రామంలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా విద్య పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో ద్వాదశి జ్యోతిర్లింగాలకు బస్మాభిషేకం జరిపించారు భక్తులు శివనామ స్మరంతో శివనామ స్వరాన్ని జపించారు. భక్తులందరూ జ్యోతిర్వాస్తు విద్యాపీఠానికి వస్తే ఆ యొక్క శివుడు మీ అందర్నీ భక్తులను ఆశీర్వదిస్తారని తెలిపారు. చిన్నలు పెద్దలు మహిళలుఅధిక సంఖ్యలో వచ్చి ఒక శీతాన్ని దర్శించుకుని శివనామ స్వరం చేశారు.



# విజ్ఞాన సంపద అందించేవి గ్రంథాలయాలు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల విద్యాధికారి డి. అంజయ్య సోమవారం




సదాశివపేట మండలంలోని నందికంది ప్రాథమిక పాఠశాలకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు గ్రంథాలయం కు విద్యార్థులకు చదువుకోవడానికి వీలుగా గ్రంథాలను అందజేశారు. విజ్ఞాన సంపద అందించేవి గ్రంథాలయాలని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు.ప్రథమ్ స్వచ్ఛంద సంస్థవారు అందించిన గ్రంథాలను ఉపయోగించి పఠన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వివరించారు.కథల పుస్తకాలు,నాటికలు, వ్యాసాలు,జాతీయ నాయకుల గ్రంథాలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, సిఆర్పి రాజేశ్వర్, నందికంది ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు కాన్వోపాత్ర, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్, సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గోపాల్, సి.ఐ.ఎం మంజుల మరియు మండల విద్యాధికారి, సదాశివపేట,పుల్కల్ మరియు చౌటాకూర్ మండలాలు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మట్టి కుండలో నీళ్లు తాగడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలుసా"

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మట్టి కుండలో నీళ్లు తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదన్న విషయం



తెలిసింది ఎంత నీరు తాగితే అన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అందులో ప్రస్తుతం సమ్మర్ కాబట్టి నీటిని మరింత ఎక్కువగా తీసుకోవాలి. ఎందుకంటే చెప్పంద రూపంలో శరీరంలో నీరు బయటకు వెళ్ళిపోతుంది దీంతో డి ఐబ్రేషన్ బారిన పడే అవకాశాలు ఉన్నాయి అయితే వేసవి తాపం నుంచి బయటపడేందుకు చాలామంది ఫ్రిడ్జ లోని వాటర్ తాగుతూ ఉంటారు కానీ ఫ్రిజ్ వాటర్ ఎక్కువగా తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిదన్న విషయం తెలిసిందే ఎంత నీరు తాగితే అంత ఆరోగ్యం ప్రయోజనాలు ఉన్నాయి .మట్టి కుండలోని నీరు సహజంగానే చాలా చల్లగా ఉంటాయి ఫ్రిజ్లోని వాటర్ కంటే ఈ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది ఫ్రిజ్లోని చల్లని నీరు తాగితే చాలా సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయని కుండనీరు తాగితే శరణునికి చలువ చేస్తుంది. ఇప్పుడంటే వంట పాత్రల్లో ఎన్నో రకాలు వచ్చాయి. కానీ పూర్వం మాత్రం అన్ని మట్టి కుండలోని చేసేవారు నిల్వ ఉంచే పదార్థాలు సైతం వీటిలోనే ఉండేవి మట్టి పాత్రల్లో చాలా రకాల పోషకాలు ఉంటాయి విటమిన్స్ ఖనిజాలు లభిస్తాయి కాబట్టి శరీరానికి చాలా మంచిది శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి తద్వారా వ్యాధులతో పోరాడే శక్తి మీకు లభిస్తుంది ఈ నీరు తాగడం వల్ల గొంతు నొప్పి జలుబు రావు అలాగే జీనకేయ మెరుగు పడుతుంది కుండలలో నీలో ఎలాంటి బాక్టీరియా ఉండదు. కాబట్టి అందరూ వేసవిలో కుండనీరనే తాగాలని వైద్యులు తెలుపుతున్నారు.

# సంగారెడ్డిలో దళిత సంఘాల సమావేశం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి లోని అంబేద్కర్ భవన్లో దళిత సంఘాల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈనెల 14వ తేదీన జరిగే అంబేద్కర్ జయంతి ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అంబేద్కర్ నడవడానికి భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి అంబేద్కర్ జయంతిని సంగారెడ్డి జిల్లాలో చాలా ఘనంగా నిర్వహించాలని నిశ్చయించినట్టు దళిత సంఘం నాయకులు అందరూ కలిసి అంబేద్కర్ భవన్లో సమావేశం అయ్యారు.

# సంగారెడ్డి మున్సిపల్ టీలో కంట్రోల్ రూమ్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :త్రాగునీటి సమస్యల కోసం సంగారెడ్డి మున్సిపాలిటీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ ప్రసాద్ చౌహన్ సోమవారం తెలిపారు. నేటి సరఫరాలో ఏమి ఏమైనా సమస్యలు ఉంటే మున్సిపల్ ఏఈ శ్రీకాంత్ 96 522 844 04 నెంబర్ కు తెలపాలని సూచించారు ఫిర్యాదులు చేసిన వెంటనే మంచినీటిని సమస్యను పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. మున్సిపల్ అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ఫోన్లు ఆచరణలో ఉండాలని తెలిపారు.

## మెదక్ పార్లమెంట్ అభ్యర్థి విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని




సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా. సదాశివ పేటమండల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సదాశివపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ హాల్ లో సదాశివపేట మండల మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం.ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి , మాజీ టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ చింతా ప్రభాకర్ కామెంట్స్ సంగారెడ్డి నియోజకవర్గంలో పెద్ద మెజారిటీ ఇచ్చి నన్ను గెలిపించారు.. శిరసు వంచి ధన్యవాదాలు

మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి కేసిఆర్ కు బహుమతి ఇవ్వాలి .సీఎం స్థాయిలో ఉన్న విషయం మారచి ఇంకా ప్రతిపక్షంలో ఉన్న అనుకొని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు ...సీఎం హెూదా మరచి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు అమలు అయ్యేవరకు పోరాటం చేస్తాం ... కాంగ్రెస్ నేతలకు ఓట్ల అడగడానికి వస్తె హామీలు అమలు చేయాలని నిలదీయండి నన్ను ఆశీర్వదించిన మాదిరిగా పెద్ద మెజారిటీతో వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి వెంకట్రామిరెడ్డి కామెంట్స్ నేను ఉమ్మడి జిల్లాలో 11 సంవత్సరాలు సేవలు అందించా. 7 సంవత్సరాలు ఒకటే ప్రాంతంలో పని చేసిన అదృష్టం నాకు కలిగింది ఉమ్మడి మెదక్ గడ్డ నా అదృష్టంగా భావిస్తున్నా..పార్లమెంట్ సభ్యునిగా మీ కుటుంబ సభ్యునిగా సేవలు అందిస్తా. నా ఉద్యోగంలో ప్రజా ఆదరణ పొందిన వ్యక్తిగా సేవలు అందించా మా పిల్లల విద్యాభ్యాసం సంగారెడ్డిలో జరిగింది. విద్యా వంతునిగా ,జిల్లా లోని ప్రతి గ్రామం తెలిసిన వ్యక్తిగా ,ప్రజల సమస్యలు ఏ విధంగా పరిష్కారం చెయ్యాలో నాకు తెలుసు.కలెక్టర్ గా ఉన్నపుడు చాలా మందికి సేవలు అందించా... నా జీవితం ప్రజా సేవకే అంకితం.నేను ఎంపీగా అయితే పివిఆర్ ట్రస్ట్ తో పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తా.నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి , ప్రభుత్వ ,ప్రైవేటు ఉద్యోగాలకు ఏ విధంగా ప్రిపేర్ కావాలో సూచిస్తా.పేద కుటుంబ సభ్యులకు కోసం ఫంక్షనల్ ఏర్పాటు చేసి ఉచితంగా ఫంక్షన్లు చేసుకునే వెసులుబాటు కల్పిస్తాం .నేను ఓట్ల కోసం చెప్పడం లేదు నేను తప్పుడు వాగ్ధానాలు చేయడం లేదు 50 సంవత్సరాలు నా సేవలు ఉండాలి కార్యక్రమంలో , పట్నం మాణిక్యం , కాసాల బుచ్చిరెడ్డి , దేశ్ పాండే ,శివరాజ్ పాటిల్ ,నరహరి రెడ్డి, ఆత్మకూర్ నాగేష్, ఆంజనేయులు ,సత్తయ్య , ఎంపిటిసి లు ,మాజీ సర్పంచులు ,గ్రామ శాఖ అధ్యక్షులు ,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల హక్కుల కొరకై పోరాడుదాం

కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఖమ్మం రూరల్,ఎం. వి .పాలెం ఉ




పాధి కూలీల హక్కులకై పోరాడుదాం. (ఏ,ఐ,పీ,కే,ఎం,ఎస్ ) రాష్ట్ర నాయకుడు బందెల వెంకయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి ప్రతి ఒక్కరు హక్కులకై పోరాడాలని సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసా- య కార్మిక సంఘం (ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకుడు బందెల వెంకయ్య, (ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్ )ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మి డి హనుమంతరావు ఈరోజు ఖమ్మం రూరల్ మండలం ఎం, వెంకటాయపాలెం జరిగిన ఉపాధి హామీ కూలీల సమస్యలపై జరిగిన జనరల్ బాడీ లో అన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని. ఈ వేసవికాలంలో మంచినీటి సరఫరా ఏర్పాటు చేయాలని. మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు. నిమ్మరసం. మెడికల్ కిట్లు. పని ప్రదేశంలో టెంట్లు వేసి పని చేయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని. దూర ప్రాంతాలకు పనికి వెళ్తే రవాణా ఖర్చులు భరించాలని. పనిలో గాయపడ్డ వాళ్లకు వైద్య ఖర్చులు రోజువారి మాస్టర్లు వేయాలని. 100 నుండి 200 రోజులు ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పించాలని. ప్రమాదంలో గాయపడిన ,మరణించిన వారి కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని. కుటుంబా లో ఒకరికి ఉద్యోగ. లైఫ్ ఇన్సూరెన్స్ అవకాశాలు కల్పించాలని. కొలతలు లేకుండా వేతనం చెల్లించాలని. పెండింగ్ లో ఉన్న కూలీ వేతనాలు చెల్లించాలని. చిన్నపిల్లలకు హాయాలను నియమించాలని . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేశాడని మళ్లీ అధికారంలోకి రావడానికి బిజెపి ప్రభుత్వం తప్పుడు పద్ధతులు అనుసరిస్తుందని వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి లౌకిక పార్టీలను ఓట్లేయాలని. ఉపాధి హామీ కూలీలకు పెంచిన వేతనం తక్షణ మే అమలు చేయాలని బందెల వెంకయ్య. తిమ్మి డి హనుమంతరావులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పై సమస్యలు మొత్తం పరిష్కారం కావాలంటే ఉపాధి హక్కుల కోసం పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసా- య కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు.( ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్ )జిల్లా నాయకుడు ఈర్ల వెంకట అప్పారావు. సామల నాగేశ్వరరావు. పర్వత శేషమ్మ. వేముల సూ- రమ్మ. దాసరి రాఘవులు. మద్దిని లక్ష్మీనారాయణ. నాగార్జున. లింగన్న బోయిన సావిత్రమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఉప వృత్తుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎం ఎం మాలకొండయ్య



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ దేవాంగపురి గ్రామపంచాయతీ నందు హస్తినాపురం వాటర్ ట్యాంక్ రోడ్డు నందు బూత్ కన్వీనర్ సూర్యబాలనందం అధ్యక్షతన చేనేత ఆత్మీయ సదస్సు నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చేనేతకి మంచి ఆదరణ లభిస్తుందని చేనేత ఉత్పత్తులు అంతర్జాతీయంగా మార్కెటింగ్ సౌకర్యం కలగజేయుటకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని, చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందని, చేనేత కార్మికుల ఉపాధికి వారి సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధిగా పనిచేస్తుందని, చేనేత ఉప వృత్తుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని, నన్ను (మద్దులూరి మాల కొండయ్య) యం.యల్.ఏ గా గెలిపించ వలసినదిగా కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్ధి బుచ్చేశ్వరరావు, శ్రీరామ రమేష్, గంజి పురుషోత్తం, కౌత్రపు జనార్దన్ రావు, పృథ్వి వెంకటేశ్వర్లు, బండారు సాంబశివరావు, సజ్జ రేణుకేశ్వరరావు, ఉమ్మటి విఠల్ నాగేంద్రం, గుంటూరు రాంబాబు, సజ్జ హేమ సుందరరావు, పెండెం లింగమూర్తి లు వేదిక మీద ఆసీనులైనారు. పెద్ద ఎత్తున చేనేత కార్మికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## టిడిపి అధికారంలోకి వస్తే చీరాలను అభివృద్ధి చేస్తా అంటున్న కృష్ణ ప్రసాద్



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చీరాల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళటంతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశంలు వచ్చేలా ఐటి హబ్, ఫిషరింగ్ హార్బర్ వంటి ఏర్పాటుకు పెట్టుబడుదారులు వస్తారని అందుకు సంబంధించిన పూర్తి ఏర్పాటు చేస్తామని బాపట్ల టిడిపి ఎంపి అభ్యర్థి కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోనే స్థానిక సప్తగిరి లాడ్జిలో నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చీరాల ప్రాంతంలో అత్యధికంగా ఉన్న చేనేతల వర్గాల అభివృద్ధికి చేనేత టెక్స్టైల్స్ పార్క్ ను నిర్మించి ఎక్స్పోర్ట్స్ రీసెర్చ్, ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. హైదరాబాద్ లో చంద్రబాబు ఐటీ రంగాన్ని ఏర్పాటు చేసి ఐదు లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగం అవకాశాలను కల్పించగా, పరోక్షంగా మరో 25 లక్షల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. బాపట్ల పార్లమెంటరీ కేంద్రంగా చీరాల నియోజకవర్గంలో ఐటీ హబ్, ఫిషరింగ్ హార్బర్, పలు పరిశ్రమల వంటి ఏర్పాటులకు పెట్టుబడుదారులను తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో దళితులు, ముస్లిం మైనారిటీ, వెనకబడిన వర్గాల వారందరికీ స్కిల్ డెవలప్మెంట్ స్కీం ద్వారా, బ్యాంకు రుణాలను సబ్సిడీతో అందించి వారిని అభివృద్ధి చేస్తామన్నారు. ఈపిరిపాలెంలో ఆటోనగర్ను అభివృద్ధి చేస్తామని, అదేవిధంగా కఅష్ణ కెనాల్, ఇరిగేషన్ వాటర్ ను రైతుల పొలాలకు చివరి ఎకరా వరకు నీరు అందిస్తామన్నారు. డ్రైనేజీ పారుదలను మెరుగుపరిచి తోటవారిపాలెం స్కీంను అభివృద్ధి చేస్తామన్నారు. దళితులకు సంబంధించిన 27 స్కీములను వైసిపి ప్రభుత్వం తొలగించింది అని టిడిపి అధికారంలోకి రాగానే వాటితో పాటు మరికొన్ని స్కీములను ఏర్పాటు చేస్తామన్నారు. కుందేరులో కాలువను అక్రమంగా పూర్తి చేసి అక్రమ నిర్మాణాలను వైసిపి చేపట్టిందని టిడిపి ప్రభుత్వం రాగానే దానిని కూల్చివేసి ప్రజా ఆస్తులను కాపాడి కుందేరును అభివృద్ధి చేస్తాం అన్నారు. ఈ నేపథ్యంలో చీరాల నుండి వాడరేవుకు నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేసే అవకాశం ఉంది అని అన్నారు. వేటపాలెం రైల్వే స్టేషన్ లో ప్లాట్ ఫారం చివర ఉన్న ఫ్లై ఓవర్ ను ప్రయాణికుల అవసరాల కోసం స్టేషన్ మధ్యలో ఏర్పాటు చేస్తాం అన్నారు. బాపట్ల, చీరాల, కారంచేడు కు ప్రధాన జంక్షన్ గా ఉన్న కారంచేడు గేటు వద్ద నూతనంగా ఆర్ఓబి ను నిర్మాణంకు, చీరాల ఫైర్ స్టేషన్ వద్ద ఆర్ఓబి కు ఏర్పాట్లు చేస్తాం అన్నారు. నియోజకవర్గంలో ప్రతి సమస్య తమ దృష్టిలో ఉందని రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం.కొండయ్యకు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న తనకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించినట్లయితే సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు నాతాని ఉమామహేశ్వరరావు, కూటమి నాయకులు, పలువురు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి విజయవంతం చేయండి



కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం విజయవంతం చేయండి.అణగారిన వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చెందాలని నిత్యం కృషి చేసిన మహనీయుడు అగ్రవర్గాల చెరసాలలో నుండి అన్నగారిన వర్గాలను బయటికి తీసుకొచ్చిన మహాత్ముడు సమాజంలో స్త్రీలకు కూడా సగభాగం కావాలని వారికి చదువు ఉండాలని ప్రత్యేక స్కూల్ ఏర్పాటుచేసిన మహనీయుడు పూలే తన భార్యను అణగారిన వర్గాలకు చదువు చెప్పిన మొదటి పంతులమ్మ సావిత్రిబాయి పూలే అందుకే మహాత్మ జ్యోతిబాపూలే అని గొప్పగా చెప్పుకుంటారు .బిఆర్ అంబేద్కర్ కి గురువు అయినటువంటి మహాత్మ జ్యోతిబాపూలే కు జయంతి కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దళిత బహుజన నాయకులు కవులు కళాకారులు జర్నలిస్టులు వివిధ కుల సంఘాల నాయకులు వివిధ పార్టీలో ఉన్న రాజకీయ నాయకులు మరియు ముఖ్యంగా బీసీ నాయకులు పాల్గొని పాలే- రు నియోజకవర్గం కూస- ుమంచి మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి జయంతి మహా ఉత్సవాన్ని విజయవంత చేయాలని బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ పిలుపు ఇవ్వడం జరిగింది.

# ఆత్మకూర్( యస్ )మండల పాస్టర్స్ పెలోషిఫ్ ఆధ్వర్యంలో దేశం కొరకు ప్రార్ధన



**మండల అధ్యక్షులు రెవ. డా. జి. శాంతయ్య**
**జిల్లా అధ్యక్షులు : బిషప్ దుర్గం ప్రభాకర్**

సూర్యాపేట జిల్లా, ఏప్రిల్ 08(వాస్తవ తెలంగాణ న్యూస్) : స్థానిక ఆత్మకూర్ (యస్ ) మండల కేంద్రంలోని నెమ్మికల్ గ్రామం లో డబ్ల్యూ. యం. ఇ. షాలోమ్ ప్రార్ధన మందిరం నందు ఆత్మకూర్ యస్ మండలం అధ్యక్షులు రెవ. డా. జి. శాంతయ్య ఆధ్వర్యంలో ఘనంగా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమనీకి సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ సమైక్యత కొరకు పాటుపడాలని,భారతదేశం సెక్యులర్ దేశం అనీ అన్నీ మతాలకు, కులాలకు భిన్నత్వం లో ఏకత్వం అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట పట్టణ అధ్యక్షులు ఐ. పి.సి. ఎలషడ్డాయి ప్రార్ధన మందిరం తాళ్లగడ్డ పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్ సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు పాల్గొని దేశం కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. వాక్యపదేశకులు రెవ. డా. పంది మార్కు ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ యడవెల్లి అబ్రాహాము, రెవ. పుల్లారు బోయాజ్, పాస్టర్ సూరబోయిన దావీదు, శ్యాగ యాకోబు, బానోత్ సుధాకర్, దారావత్ సైదా నాయక్, నకిరేకంటి సైమన్, బొల్లెద్దు మోజెస్, చిల్కూరి బాలరాజు, నర్సింహా చారి,పాస్టర్ రెవ. డా. జలగం జేమ్స్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం వాస్తవ తెలంగాణ: మంత్రి పొంగులేటి ఉగాది శుభాకాంక్షలు తెలుగువారి నూతన ఏడాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని.. ఉభయ జిల్లాలు, రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరానికి .. సంప్రదాయబద్ధంగా స్వాగతం పలుకుదామని పేర్కొన్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడిలోని తీపి, చేదు మాదిరిగానే.. కష్టం, సుఖం అనేవి జీవితంలో సహజమని తెలిపారు. కొత్త తెలుగు సంవత్సరంలో అంతా శాంతంగా సాగాలని, ప్రజలందరికీ మంచి జరగాలని, అంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పంచాంగ శ్రవణం, ప్రత్యేక పూజలతో అందరూ ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే మర్రి రాజశఖరరెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :రాష్ట్ర ప్రజలకు , ముఖ్యంగా మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గ ప్రజలకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రేపటి నుంచి శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శు భం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నె- రవేరాలని శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటి చెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపు కోవాలని శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అభిలషించారు.ప్రజలు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ముఖ్యంగా మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గ ప్రజలందరికీ అన్ని రంగాలలో రాణించేలా శక్తిని అందించాలని ఆ భగవంతుణ్ణి కోరుకున్నారు.

# అయ్యప్ప భక్తుల సమస్యలను పరిష్కరించాలి

**అయ్యప్ప స్వామి తత్వాన్ని కించపరిచే వారిపై చర్యలు**



**-అయ్యప్ప స్వాముల సమావేశంలో తెలంగాణ అయ్యప్ప జేఏసీ ప్రతినిధులు**

ఎల్బీనగర్: ఏప్రిల్ 8 వాస్తవ తెలంగాణ న్యూస్: అయ్యప్పస్వామి తత్వాన్ని కించేపరిచే శక్తులపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ అయ్యప్ప జేఏసీ ముక్తకంఠంతో నినదిస్తుందని జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు. అమావాస్యను పు- రస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ లోని శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వాములతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంపాపేట డివిజన్ కార్పొరేటర్, అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ వంగా మధుసూదన్ రెడ్డి హాజ- రయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి ఎంతోమంది అయ్యప్ప స్వామి మాలధారణ చేసి లక్షలాది మంది శబరిమల యాత్రకు వెళ్తున్నారని, వారికి కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అయ్యప్ప స్వాములకు కనీస వసతులు, మంచినీరు, ఆహారం, వైద్య సదుపా- యాలు అందలేక గంటల తరబడి క్యూలైన్ లో నిలబడి ఎన్నో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. అయ్యప్ప స్వాముల సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. తెలుగు రాష్ట్రాల నుండి వెళ్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు, కేరళ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అయ్యప్ప స్వామి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తెలంగాణ జేఏసీ ప్రతినిధులు కోరారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీవీ.రమణ గురుస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ అయ్యప్ప ఐక్య వేదిక కన్వీనర్లు అబ్బగౌని బాలకృష్ణ గౌడ్ గురుస్వామి, నాయిని బుచ్చిరెడ్డి గురుస్వామి, రాధాకృష్ణ గురుస్వామి, ప్రేమ్ గాంధీ గురుస్వామి, ఎమ్మార్వో వసుంధర వల్లి, గురుస్వాములు కేశవ్, సత్యప్రియ, రాజు దేశ్ పాండే, వీరస్వామి, బాపిరెడ్డి, కిట్టు, తలారి వినోద్ కుమార్, శరన్ దాస్, విగ్నేష్, బసవేశ్వర, ప్రభాకర్ రెడ్డిలతో పాటు వివిధ జిల్లాల నుంచి వందలాది మంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు: దుగ్గిరెడ్డి గురవారెడ్డి



సీతారామపురం ఏప్రిల్ 8 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి నియోజకవర్గం ప్రజలకు క్రోధినామ సంవత్సర ఉగాది శు భాకాంక్షల ను వైఎస్ఆర్సిపి ఉదయగిరి నియోజకవర్గ సీనియర్ నాయకుడు సీతారామపురం మాజీ జడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా గురవా రెడ్డి మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలుస్తుందని అన్నారు. ఉగాది పచ్చడి లాగే అందరి జీవితాలు షడ్రుచుల సంగమంగా మారాలని, ప్రజలందరూ ఈ ఉగాది పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రతిఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# జిల్లాలో పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి

- ముమ్మరంగా తనిఖీలు...18 చెక్‌పోస్టుల ఏర్పాటు..
- 1.96 కోట్లు విలువైన నగదు, మద్యం, బంగారు,వెండి సీజ్
- మీడియాలో ప్రకటనలకు అనుమతి తప్పనిసరి
- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్
- ప్రజలు నిర్భయంగా ఓటు వినియోగించుకోవడమే లక్ష్యం : ఎస్పీ ఆరీఫ్ హఫీజ్
- మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ



నెల్లూరు, ఏప్రిల్ 8 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):భారత ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జిల్లా ఎస్పీ ఆరీప్ హఫీజ్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించేందుకు వారం ముందే ఎన్నికల ఏర్పాట్లు మొదలుపెట్టినట్లు చెప్పారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. కోడ్ ఉల్లంఘనకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సి%--%విజిల్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 257 ఫిర్యాదులు రాగా ఫిర్యాదు వచ్చిన 100 నిమిషాల్లోనే పరిష్కరించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో నగదు, మద్యం, ఇతర వస్తువుల తరలింపుపై ప్రత్యేక దృష్టిపెట్టామని, జిల్లావ్యాప్తంగా 18 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి గట్టి నిఘా పెట్టామన్నారు. జిల్లా సరిహద్దులు, ప్రధాన మార్గాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1200 లీటర్లు రూ.7.50 లక్షలు విలువైన మద్యం, 92 లక్షల నగదు, 88 లక్షల బంగారు, వెండి, 7 లక్షలు విలువైన ఇతర వస్తువులను మొత్తం రూ.1.96 కోట్ల విలువైన సామాగ్రిని సీజ్ చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఈనెల 10 నుంచి ప్రతి నియోజకవర్గంలో 3 ఎస్ఎస్‌టి (స్టాటిస్టిక్స్ సర్వయివల్ టీమ్స్) బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఎంసిసి బృందాలు నిరంతరం కోడ్‌ను పక్కాగా అమలు చేసేందుకు పనిచేస్తున్నట్లు చెపారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు ఎం సి ఎం సి నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ పేర్కొన్నారు. పత్రికల్లో పొలిటికల్ అడ్వర్టైజ్ మెంట్లు ప్రచురించే ప్రింటర్లు, కరపత్రాలు, పోస్టర్లు ప్రచురించే ప్రింటర్లు... ప్రచురించిన 48 గంటల్లో డిక్లరేషన్ ఫారమ్ లను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ యం. హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పెద్ద పత్రికలు, చిన్న పత్రికలు, పిరియాడికల్స్ పొలిటికల్ అడ్వర్టైజ్ మెంట్ ప్రింట్ చేస్తున్నాయని, అందుకు సంబంధించిన ఎంపెండిక్స్ - %ూ% మరియు %దీ%, పబ్లిషర్ ఆధార్ కార్డు, ప్రకటన, పాంప్లెట్, పోస్టర్ కాపీలతో పాటు సంబంధిత బిల్లు కాపీని కూడా జత చేసి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో గానీ, ఎం.సి.ఎం.సి. కార్యాలయంలో గానీ అందజేయాలని ఆయన తెలిపారు. అట్లు అందజేయని వారి విషయంలో సెక్షన్ 127%ూ% ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘనలపై ఇప్పటివరకు 27 కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ప్రజలందరూ నిర్భయంగా ఓటు వేయడమే తమ ప్రధాన లక్ష్యం :ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును వినియోగించుకోవడమే ప్రధాన లక్ష్యంగా పోలీసుశాఖ పనిచేస్తుందని ఎస్పీ కె.ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. గ్రామాల్లో సీఐలు, ఎస్సైలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గ్రామపెద్దలతో మాట్లాడుతూ ఘర్షణలకు తావులేకుండా అన్ని ప్రశాంత వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక దృష్టిస్తున్నట్లు చెప్పారు. చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టి ముమ్మరంగా తనిఖీ చేపట్టినట్లు చెప్పారు. ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా నూటికి 200శాతం ప్రశాంత వాతావరణంలో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా కృషి చేస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా సమాచార-పౌర సంబంధాల అధికారి కె సదారావు, డిపిఆర్‌వో టి.మోహన్‌రాజు,

# మర్రిపాడులో మహా మహులు



టిడిపి ఆత్మీయ కలయిక ఆత్మీయ సమావేశం



మర్రిపాడు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):జరగబోవు సార్వత్రిక ఎన్నికల సంగ్రామానికి సన్నద్ధం కావడానికి . మండల ఆత్మీయ సమావేశాల నిర్వహణలో భాగంగా మర్రిపాడు మండల కేంద్రం మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి స్వగృహం టిడిపి ఆత్మీయ సమావేశానికి వేదికైంది మాజీ మంత్రి,ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి తో కలిసి మాజీ ఎమ్మెల్యే లు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామి రెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు మహా మహులు ఒకే వేదిక పై దర్శన మిచ్చి టిడిపి కార్యకర్తల్లో జోష్ ను నింపారు.తోలుత మర్రిపాడు కు విచ్చేసిన ఆనం రామనారాయణ రెడ్డి కి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతమ్మ సాదర స్వాగతం పలికి ఆత్మీయ ఆహ్వానం నిర్వహించారు.సభకు అధ్యక్షత వహించిన టిడిపి మండల అధ్యక్షులు అరికట్ల జనార్దన్ నాయుడు ముఖ్య ఆకర్షణ గా నిలిచారు నవ్యాంధ్ర అభివృద్ధి నవ్యంధ్రప్రదేశ్ సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని టిడిపి,బిజెపి, జనసేన ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి అన్నారు. కొమ్మి లక్ష్మయ్య నాయుడు మాట్లాడుతూ గత ఐదుసంవత్సరాల పీరియడ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ల్యూటీ లకు కేరఫ్ గా తయారైందన్నారు ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణ రెడ్డి పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు నిలిచి పోయిన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడం ఆనంకె సాధ్యమని ఆయన్ను ప్రజలు దీవించి రాబోయే ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించాలని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ అవినీతి కి కేరఫ్ మాదిరిగా మర్రిపాడు మండలం తయారైందని అయన విమర్శించారు గత ఐదు సంవత్సరాలలో ఇక్కడ పరిపాలించిన పాలకులు మర్రిపాడు మండలానికి చేసిందేములేదన్నారు ఆదే విదంగా ఆత్మకూరు నియోజకవర్గానికి కూడా ఎలాంటి అభివృద్ధి చేయకపోగా మేము చేసిన అబివృద్ధి పనులకు శిలాఫలకలు రిబ్బన్లు కట్ చేసెందుకే ఈ ఐదు సంవత్సరాల సమయం సరిపోయిందన్నారు గతంలో తాను ఈ నియోజకవర్గ శాసన సభ్యుడిగా ఎన్నికైన రాష్ట్ర మంత్రిగా త్రాగు నీరు వైద్య సౌకర్యము ఐ టి ఐ కళాశాల రహదారులు చేశానన్నారు. ప్రస్తుత పాలకులు ఏమి చేయలేదన్నారు ఈ మండలంలో యదేచ్ఛగా గ్రావెల్,ఇసుక, కేరఫ్ గా మర్రిపాడు మండలం తయారైదన్నారు సోమశిల హైలెవల్ కెనాల్ కాలువ పనులు నిలుపు చేసి మండల ప్రజలకు అన్యాయం చేసారని తాను తిరిగి శాసన సభ్యుడైతే చివరి ఆయకట్టు వరకు సాగు నీరు తెచ్చి పంట ఎండిపోకుండా ఉండేందుకు కృషి చేస్తానన్నారు తమది రైతు ప్రభుత్వం అని చంద్రబాబు నాయుడు స్వయానా రైతు కాబట్టి రైతుల గురించి వారి యోగ క్షేమల గురించి బాగా తెలిసిన వ్యక్తి అన్నారు ఇప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల పట్ల రైతు సమస్యలపట్ల ఈ ఐదు సంవత్సరాలు టైంలో ఏమిచేసింది లేదన్నారు తాను ఆత్మకూరు లో వంద పడకల జిల్లా ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే అది ఏమాత్రం ముందుకు సాగకుండా ఉన్న బెడ్లు కూడా కుదించుకుపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు కీర్తి శేషులు మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి కానీ ప్రస్తుత శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి కానీ దోచుకోవడం తప్ప మండలాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడని పార్లమెంట్ అభ్యర్థి గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే మండలాన్ని అన్ని విదాలా అభివృద్ధి చేసేందుకు తాను సాయశక్తుల కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వైఫల్యం చెందారన్నారు. రూ 2.70 వేల కోట్ల రూపాయలు నేరుగా అందరి ఖాతాలకు వేస్తున్నామని ప్రతి ఒక్కరూ వైసీపీకి ఓటు వేయాలని ముఖ్యమంత్రి అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు 89 లక్షల రేషన్ కార్డులు ఇవ్వగా వైసిపి ప్రభుత్వం వాటిని 69 లక్షలకు కుదించారని ఈరేషన్ కార్డులు తొలగించడానికి గల కారణాలను వైసిపి ప్రభుత్వం చెప్పాలన్నారు. టిడిపి హయాంలో రేషన్ కార్డు కలిగిన వారికి బియ్యంతో పాటు 8 రకాల సరుకులు అందజేశారని, వైసిపి ప్రభుత్వం బియ్యానికి పరిమితం చేసిందన్నారు. కేంద్రప్రభుత్వం 5.65 వేల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ఉచితంగా ఇస్తే జగన్ ముద్రించిన కార్డులకు ఇస్తున్నారన్నారు. రైతు భరోసా కింద రైతులకురూ 13500లు ఇస్తామని చెప్పిరూ7500లు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం రైతులకు పిఎం కిసాన్ కింద ఇచ్చే రూ 6000 లు కలుపుకుని మొత్తం నేనే ఇస్తున్నానని అనడం సిగ్గుచేటన్నారు. ఇలా పేదలను రైతులను జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇవ్వక 70 పథకాలు రద్దయ్యాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంక్షేమానికి 19 శాతం నిధులు ఖర్చు చేయగా, వైసిపి ప్రభుత్వం 15శాతం నిధులు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ కింద 16 లక్షల మంది పేద విద్యార్థులకు అందించామని, జగన్ ప్రభుత్వం 9 లక్షల మంది విద్యార్థులకు ఇచ్చిందన్నారు. మద్యం తయారు చేసే కంపెనీలకు విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అవినాష్ రెడ్డి, మిథున్ రెడ్డి యజమానులుగా ఉండి విషపూరితమైన మద్యము తయారుచేసి పోట్లాదిమంది పేదల బ్రతుకులతోఆటలాడుకుంటున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి మద్యం వ్యాపారంలో లక్షల కోట్లు దోసుకుంటున్నారన్నారు. బాబాయిని చంపిన వారిని వెంటపెట్టుకొని తిరుగుతున్నారన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడానికి జగన్ అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. అధికారాన్ని కాపాడుకునేందుకు ఒకసారి తండ్రిని మరొకసారి బాబాయ్ గుండెపోటు గొడ్డలిపోటని జగన్ చిత్రీకరించాడని ఎద్దేవా చేశారు. దోపిడి సామ్రాట్ జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని సొంత చెల్లెలు ప్రజలకు నిజాలు తెలియజేసేందుకు బయలుదేరారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల హై లెవల్ కెనాల్ పనులు పూర్తి చేసి మండల ప్రజలకుసాగుత్రాగునీరు అందిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు, ఐదేళ్లలో యువతకు 20 లక్షల మందికి ప్రైవేటు ప్రభుత్వంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15వేలు, ఇద్దరు ఆడబిడ్డలు ఉంటే రూ 30000, ముగ్గురు ఉంటేరూ 45వేలు ఇసామన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ 20వేలు అందజేస్తామని, ప్రతి మహిళకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. 18 ఏళ్లు దాటిన ప్రతి ఆడబిడ్డకు నెలకురూ 15 వేలు చొప్పున 54 సంవత్సరాల వరకు ఇస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. సబ్ ప్లాన్ నిదుల తో బీసీలను ఆదుకుంటామని , బలహీన వర్గాలవారికి 50 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యం కల్పిస్తామన్నారు. త్వరలో జరగబోయే మహాసంగ్రామం లో మొదటి ఓటు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, తనకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శాంతకుమారి, వైసిపి నాయకులు రవీంద్రారెడ్డి గిరినాయుడు శాఖమూరి నారాయణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రిప్పుతో వేసిన పంటలను పరిశీలించిన ఓ ఎస్ డి.

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):మర్రిపాడు మండల పరిధిలోని తిక్కవరం గ్రామంలో 2023 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏపీఎంఐపీ ద్వారా సన్న కారు చిన్న కారు రైతులకు సుధాకర్ కంపెనీ రాయితీ తో ఇచ్చిన డ్రిప్పు పరికరాలను మరియు సాగుచేసిన పంటలను సోమవారం ఏపీఎంఐపీ రాష్ట్ర ఓఎస్డి ఎం వెంకటేశ్వర్లు పరిశీలించారు .ప్రభుత్వం రైతు ద్వారా అందించిన డ్రిప్పు పరికరాలు ఎలా ఉపయోగ పడుతున్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. బోర్ల ద్వారా నీరు కట్టే దానికంటే చాలా నీరు ఆదావుతున్నాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు .ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని తద్వారా అభివృద్ధి చెందాలని రైతులకు ఓ ఎస్ డి వెంకటేశ్వర్లు సూచించారు. ఆయన వెంట ఏపీఎంఐపి జిల్లా ఎంఐ ఇంజనీర్ బాలాజీ ,ఎమ్ ఐ



డి సి నరేష్, సుధాకర్ కంపెనీ ప్రతినిధి డి ఉపేంద్ర రైతులు ఉన్నారు.

# జిల్లాలో గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

ఖమ్మం వాస్తవ తెలంగాణ : ఖమ్మం నగరంలో మంత్రి పొంగులేటి పర్యటన తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా 7వ డివిజన్ ఖానాపురంలో నూతనంగా నిర్మించిన కృష్ణుని గుడి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బాలాజీనగర్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మలీదు జగన్, దండా జ్యోతిరెడ్డి, పల్లెబోయిన చంద్రయ్య యాదవ్, లక్ష్మీ నారాయణ, స్వరూప, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు



పాల్గొన్నారు.



పేదల బతుకు మారింది వైఎస్సార్సీపీ వల్లే.
పొత్తుల పార్టీల వారు చిత్తు కావడం ఖాయం..
కరటంపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మేకపాటి
ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి.

# జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం.

ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమ పాలన అందించాలని, ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కరటంపాడు, సాతానుపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే మేకపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలకు వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు.

గడచిన ఐదేళ్లలో జగనన్న అందించిన సుభిక్ష పాలనను ప్రజలకు వివరించి మళ్లీ ఒక్కసారి అవకాశం ఇస్తే ఆ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మరిన్ని ప్రజా ఉపయోగకరమైన పనులు చేపడుతారని అన్నారు. ఐదేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదినే పింఛను అందించామని, దీనిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు వాలంటీర్ల వ్యవస్థ సేవలను అడ్డుకుని పింఛన్ దారులను కష్టాలకు గురిచేశారన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందచేశారని, ఒక్క కరటంపాడు పంచాయతీ పరిధిలోని రూ.12.63కోట్ల మేర డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా అందచేయడం జరిగిందని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.22 లక్షలు అందచేయధం జరిగిందని అన్నారు. పంచాయతీ పరిధిలో 171 మంది రైతులకు సంబంధించిన సుమారు 140 ఎకరాలకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. గత ఐదేళ్ల కాలంలో జగనన్న ఇంతటి సంక్షేమాన్ని అందించారని, రానున్న రోజుల్లో కరటంపాడు పంచాయతీకి చేయబోయే పనులను సైతం ఇప్పుడే తెలుపుతున్నామని అన్నారు. కమ్యూనిటి హాల్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, బస్ షెల్టర్ ఏర్పాటుతో పాటు పంట కాలువకు సిమెంట్ కాంక్రీట్ నిర్మాణం, శ్మశానానికి మౌళిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేస్తామని వివరించారు. సంక్షేమ సారధి జగనన్నను ఎదుర్కొనేందుకు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఒక్కటే పోటి చేయలేక ఒక సినిమా యాక్టర్ ను ముందు తీసుకొచ్చారని, అతనితో కూడా పనికాదని తెలుసుకుని ఢిల్లీకి పరుగెత్తి టిక్కెట్లు అందించి మరీ పొత్తులు పెట్టుకున్నారని, ఇలా పార్టీల పొత్తులతో పడి ప్రజలతో పొత్తు మరచిపోయారని, వారిని ప్రజలందరూ చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. సంక్షేమాభివృద్ధి కోసం జగనన్న ప్రజలతో పొత్తు పెట్టుకున్నారని, రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో పోటి చేస్తున్న వైఎస్సార్సీపీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలన్నారు. ప్రజలే ఆయన వారధులుగా మారి మరోమారు సారధ్య బాధ్యతలు అప్పగించాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్సీపీలో చేరడంతో వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కరటంపాడులోని మస్జీదే అక్సాలో ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి తొలుత ప్రత్యేక దువా కార్యక్రమంలో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ముస్లీం సోదరులకు ముందస్తుగానే

# ముఖ్యమంత్రి కలిసిన సీతారాంపురం వైసిపి నేతలు

సీతారాంపురం ఏప్రిల్ 7 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా శనివారం నెల్లూరుకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు, సీతారామపురం మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు లు మర్యాదపూర్వకంగా కలిశారు .అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి , ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించి బహుమతిగా అందిస్తామని, వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తొలి క్యాబినెట్ లో మేకపాటి కుటుంబానికి మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. గతంలో కంటే అత్యధిక మెజారిటీ వచ్చేలా వైఎస్ఆర్సిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని



ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు.

# ప్రజలతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తులు న్యాయవాదులు : ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల




సంక్షేమం, అభివృద్ధి, మాటతప్పని అంశాలను లీగల్ సెల్ ప్రజల్లోకి తీసుకెళ్లాలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): నేటి సమాజంలో ప్రజలతో నిత్యం సత్సంబంధాలు కలిగిన వ్యక్తులలో అతి ముఖ్యమైన వారు న్యాయవాదులని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదివారం నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్ లోని రామచంద్ర కళ్యాణ మండపంలో జరిగిన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయవాదుల ఆత్మీయ సదస్సులో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు నగర ఎమ్మెల్యే గారు పొట్లూరు ప్రవంతి జయవర్ధన్, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ ఖలీల్ అహ్మద్, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి, సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు మల్లారెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి తదిత కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవాదుల ఆత్మీయ సదస్సుకు హాజరైన న్యాయవాదులు ఉద్దేశించి నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలతో మంచి సంబంధాలు కలిగిన వ్యక్తుల్లో న్యాయవాదులు ముఖ్యులని, వారందరు గడచిన ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న విధానాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాల్సిన బాధ్యత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులుపైన ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ అండగా నిలవాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సదస్సుకు హాజరైన న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ రామిరెడ్డి రోజారెడ్డి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ సిద్ధన సుబ్బారెడ్డి, రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి కాటా సురేంద్ర రెడ్డి, రాష్ట్ర ఎన్నికల జాయింట్ సెక్రెటరీ ధనపాల రమేష్, జిల్లా లీగల్ సెల్ నాయకులు, సభ్యులు, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 14 లోపు 12 డి జాబితా సిద్ధం చేయాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి సెక్టార్ పరిధిలోని బూతు లెవెల్ అధికారులు అందరూ ఏప్రిల్ 14 లోపు 12 డి జాబితా అందజేయాలని సెక్టార్ అధికారి మల్లికార్జున తెలిపారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లో దివ్యాంగులు అని ఓటర్ లిస్టులో మార్క్ చేసిన వారు ఉద్యోగస్తులు వారి జాబితాలో సిద్ధం చేయాలన్నారు ఏప్రిల్ 18 నుంచి 20వ తేదీ లోపు జాబితాలో ఉన్న వారి ఇంటికి వెళ్లి 12 డి ఫామ్ అందజేసి డెకరేషన్ తీసుకుంటామన్నారు

# ఉపాధి పనుల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోనీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున ఇటువంటి రాజకీయ పార్టీ నాయకులు చేత పనులు ప్రారంభించడం వంటి కార్యక్రమాలు చేపట్టకూడదని ఆమె ఉపాధి సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు ఉపాధి సిబ్బంది ఎన్నికల ప్రచారాలలో పాల్గొన్న రాదని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాసరావు ఈసీలు టి ఏ లు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుని ఇంట్లో పండుగకు స్నేహితుల చేయూత



(ఉదయగిరి) ఏప్రిల్ 8 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :తమతో పాటు కలిసి చదువుకున్న, తమతో ఆడుకున్న, కలిసి మెలిసి తిరిగిన తమ చిన్న నాటి స్నేహితుడు హుస్సేన్ బాషా ఇంట్లో పండుగ కోసం తన స్నేహితులు పదవ తరగతి 1993 బృందం చేయి అందించింది. హుస్సేన్ బాషా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని ఎలాంటి పని చేయలేని పరిస్థితిలో ఉన్నాడని తెలుసుకొని బాల్య స్నేహితులు హుస్సేన్ బాషా తలుపు తట్టారు. 1993బృందం లో కొందరు కలిసి 8500 రూ-పాయలు పండుగ ఖర్చుల కోసం అందచేశారు. ప్రతీ మిత్ర బృందం లోనూ ఉన్న వాళ్లు లేని వాళ్లు ఉంటారు. కానీ మనసున్న వాళ్లు అరుదుగా ఉంటారు. సాయం ఎంత అనేదానికంటే అవసరానికి ఆడుకోవటం చాలా గొప్ప. ఈ సంఘటన మరి కొందరికి స్ఫూర్తినిస్తుందన్న ఉద్దేశంతో ఈ సహాయాన్ని బయటకి చెప్పామని మిత్రులు చెప్పటం విశేషం. ఈ కార్యక్రమంలో మున్నా, పజిల్, సుభాని, నసిర్ సయ్యద్ సుభాని, ఖాజామిత్రులు పాల్గొన్నారు.

# చిన్నవారైనా సంకల్పం గొప్పది

**యువత సేవలు అభినందనీయం**

(ఉదయగిరి) ఏప్రిల్ 8 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : వారందరూ చిరు వ్యాపారులు, కొందరు దినసరి కూలీలు, మరికొందరు చేతి వృత్తులు చేసే కార్పెంటర్ లు, వెల్డర్లు, అందరూ చిన్న వారే అయినా వారి గొప్ప మనసుతో పదిమందికి సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన యువత చొరవ అభిందనీయం. ఉదయగిరి లోని దిలావర్ భాయ్ వీధికి చెందిన యువకులు అందరూ కలిసి దిలావర్ భాయ్ వెల్ఫేర్ అండ్ రిలీఫ్ ఆర్గనైజేషన్ ( డి డబ్ల్యు ఆర్ ఓ)గా ఏకం అయ్యారు. పవిత్ర రంజాన్ మాసం లో కఠిన ఉపవాసాలు ఉంటూ పండుగ చేసుకోలేని నిరుపేద కుటుంబాలను గుర్తించి ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. యువకులు అందరూ కలిసి వారి శక్తి మేరకు అందరూ కలిసి తమ రోజువారి సంపాదనలో పోగుచేసిన 50 వేల రూపాయల పేదల ఇంటి దగ్గరికి వెళ్లి ఒక్కో కుటుంబానికి వారి అవసరాన్ని బట్టి 1500 రూపాయల నుండి 3000 రూపాయల వరకు అందిస్తున్నారు. కేవలం పండుగ జరుపుకోలేని నిరుపేదలకు ఆర్థిక సాయం చేయడం మాత్రమే కాకుండా తమ దిలావర్ భాయ్ వెల్ఫేర్ అండ్ రిలీఫ్ ఆర్గ-నైజేషన్ ద్వారా సమాజంలోని చెడు రుగ్మతలను రూపుమాపేందుకు యువకులకు కౌన్సిలింగ్ ఇవ్వటం కూడా ప్రారంభించారు. ఫుడ్ కిట్ లు అందజేయడం, ప్రభుత్వ పథకాలు కొరకు దరఖాస్తు చేసుకోవడానికి పేదలకు సహాయ పడటం, పేద ఆడపిల్లలవిహానికి సహాయ సహకారాలు అందించడం ఇవన్నీ కూడా తమ రోజువారి సంపాదించే దినసరి వేతనంలో కొంత భాగం తీసి సహాయంగా అందిస్తున్నారు. దిలావర్ భాయ్ వీధి యువత చేపడుతున్న ఈ సంక్షేమ కార్యక్రమాలకు ఉదయగిరి మండలం తో పాటు



నియోజకవర్గంలోని ప్రజలందరూ అభినందిస్తున్నారు. ఎవరిని అడగకుండా ఎవరి దగ్గర చందాలు తీసుకోకుండా తాము కష్టపడి చెమట చిందించి సంపాదించిన రూపాయిలో పేదల కోసం కొంత ఖర్చు చేయడం అభినందనీయం. గత రెండు రోజులుగా ఉదయగిరిలో పండుగ చేసుకోలేని పరిస్థితిలో ఉన్న కుటుంబాలను గుర్తించి నేరుగా వారి ఇంటి దగ్గరికి వెళ్లి సహాయ సహకారాలు అందిస్తున్నారు ఈ దిలావర్ బాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షులు షేక్ రఫీ ( పెయింటర్) కార్యదర్శి షేక్ ముక్తియార్ ( కొలిమి పని) సభ్యులు మసూద్, నస్రుల్లా, దావూద్, ఆలీ, దావూద్ అహమ్మద్, తారీక్,అజీజ్, అలీమ్ దిలావర్ మహబూబ్ బాషా అశ్వక్, హుమయున్ లో ఈ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు.

# ఉదయగిరి దుర్గం దగ్ధం




(ఉదయగిరి )ఏప్రిల్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి దుర్గం కొండ ఆదివారం రాత్రిదగ్ధం అయింది. పరిసర గ్రామాలైనటువంటి కొండ కింద పల్లెల్లో ఉన్న పశువుల కాపరులే నిప్పు పెట్టి ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు. పశువుల కాపరులకు అవగాహన పెంచి వారిని బైండోవర్ చేసుకోవాల్సిన అటవీ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండడంతో ఉదయగిరి ప్రాంతంలో అడవులు దగ్ధానికి కారణం అవుతున్నాయి. ఇలా అడవికి నిప్పు పెట్టడం వల్ల కొన్ని వందల వన్యప్రాణులు అగ్నికి ఆహుతి అయిపోయి ఉండొచ్చు. విలువైన వృక్ష సంపద కూడాకాలిపోయి ఉండవచ్చు.ప్రతి సంవత్సరం అడవులు కాలిపోవడం ఆనవాయితీగా మారిపోయింది. పశువుల కాపరులు గొర్రెల కాపరులుకొండకు వెళ్ళిన సందర్భంలోపాత గడ్డిని తగలబెడితే నూతన గడ్డి మొలుస్తుంది అన్న మూఢనమ్మకంతో ఉద్దేశపూర్వకంగానే నిప్పు పెట్టడం జరుగుతుంది. వేసవికాలం సమీపిస్తుందని తెలిసి, గ్రామీణ ప్రజలు నిప్పు పెడతారని తెలిసికొండ చుట్టూ ఉన్న పల్లె ప్రాంతాల ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో అటవీ శాఖ విఫలమైందనే చెప్పవచ్చు. జరిగిన నష్టాన్ని నివారించలేకపోయినామరోసారి నష్టం జరగకుండా వెంటనే గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కలిగించి పశువుల కాపరులను బైండోవర్ చేసుకుంటే దుర్గంలోని మరికొంత భాగాన్ని కాపాడవచ్చుననిస్థానికులు అంటున్నారు.

# ఆమంచర్ల టీడీపీకి బిగ్ షాక్.



**అప్పయ్యకండ్రిగ టీడీపీ కీలక యూత్ నేత వైసీపీలో చేరిక.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని అప్పయ్యకండ్రిగ టీడీపీకి భారీ షాక్ తగిలింది. ఆ గ్రామ టీడీపీ యూత్ కీలక నేత, మినీ ట్రక్ అసోసియేషన్ రికవరీ హెడ్ చింతా శ్రీనివాసులురెడ్డి స్వచ్ఛందంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం నెల్లూరు వైస్సార్సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో ఆ గ్రామ ముఖ్య నాయకులు చింతా సురేందర్ రెడ్డి నాయకత్వంలో ఆమంచర్ల గ్రామం వైఎస్ఆర్సిపి నాయకులు గేనేడి వెంకటేశ్వర నాయుడు(జీవీఎన్) సహకారంతో నెల్లూరు రూ-రల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించి నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సమక్షంలో స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ద్వారా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరిన చింత శ్రీనివాసులురెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ సాదరంగా ఆయన్ను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్నామని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి చెప్పారు. వారికి భవిష్యత్తులో అన్నివిధాల అండగా నిలిచి తెలుగుదేశం పార్టీ వీడి వైసీపీలో స్వచ్ఛందంగా చేరిన చింతా శ్రీనివాసులురెడ్డికి ఆయన మిత్ర బృందానికి వాటిలో సముచితమైన గౌరవంతో పాటు అన్నివిధాలా అండదండలు అందిస్తామని విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివాజీ నాయుడు, గంగాధర్ యాదవ్, మోహన్ రెడ్డి తదితరుల తోపాటు ఆమంచర్ల, అప్పయ్యకండ్రిగ వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మూగజీవుల దాహార్తి తీరుస్తున్న సర్పంచ్



ఉదయగిరి ఏప్రిల్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వర్షాలు లేక చెర-ువులు కుంటలు వట్టి పోవటంతో తాగేందుకు నీళ్లు లేక మూగ జీవాలు అలమటిస్తున్నాయి. వాటి దాహార్తి తీర్చేందుకు బండగానిపల్లి సర్పంచ్ లక్కు రమణమ్మ ముందుకొచ్చారు. తమ పంచాయతీ లో సొంత నిధులతో తొట్లు నిర్మించి నీరు నింపుతున్నారు. పక్షులతో పాటు కొన్ని వందల మేకలు, గొర్రెలు, గేదెలు దాహం తీర్చుకుంటున్నాయి.సర్పంచ్ రమణమ్మ చూపించిన చొరవకు పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే స్ఫూర్తి తో మరికొందరు చూపితే మండలం లోని మూగజీవులు ఈ వేసవికి ప్రాణాలు నిలుపుకొంటాయని మండల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు

# గుంటూరు కు బయలుదేరిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు గుంటూరులో జరుగునున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి బయలుదేరారు ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల అభివృద్ధి చెందుతారని ఎమ్మార్పీఎస్ నాయకులు బెజవాడ బాలు గురవయ్య అన్నారు ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ మీద దృష్టి పెట్టాలని లేకుంటే పోరాటమే శరణ్యం అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పుల్లాయపల్లి ప్రభుత్వ పాఠశాలలో వాటర్ బిల్ కార్యక్రమం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పా-ఠశాలలో వాటర్ బిల్ కార్యక్రమం జరిగింది ఉదయగిరి మండల పరిధిలోని పుల్లాయపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పా-ఠశాలలో ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉదయం 8:45 కు 10 5 నిమిషాలకు 11:50 గంటల సమయంలో మూడు విడతలగా విద్యార్థుల చేత మంచినీరు తాగించి కార్యక్రమం చేపట్టామన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఉదయగిరి నియోజకవర్గ ముస్లిం సోదరులందరికీ ఆహ్వానం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు" శ్రీ బొల్లినేని వెంకట రామారావు రంజాన్ మాసం పరమార్ధాన్ని చాటుతూ ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరి, సోదరులందరికీ రేపు అనగా 09-04-2024 వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ఉదయగిరి పట్టణంలోని చిన్నమసీదు ప్రాంగణంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరుగుతుంది. లికావున నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి ఇఫ్తార్ విందును స్వీకరించవలసిందిగా ప్రార్థిస్తున్నాం. అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ తెలిపారు

# జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో

## నగదు,మద్యం అక్రమ రవాణాపై నిఘా పెంచాలి.




**జిల్లాకలెక్టర్ ఎం.హరినారాయణన్**




నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు,మద్యం అక్రమ రవాణాపై నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, మరియు పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించ డానికి ఎన్నికల సంఘం మార్చి 18న నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో 18 ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో చెక్ పోస్టులతో పాటు జిల్లా సరిహద్దుల్లో ,జాతీయ రహదారులపై మద్యం, నగదు అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు ఒక కోటి 96 లక్షల రూపాయల నగదు, మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు.జిల్లాలో ఈ నెల18 వ తేదీన ఎన్నికల గజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లాలో ఎన్నికలు సమీపంలో ఉన్నందున నగదు మద్యం అక్రమరవాణాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధిక శాతం సీజర్లు చేయాలన్నారు. చెక్ పోస్ట్ తనిఖీలలో పట్టుబడ్డ పది లక్షల రూపాయలలోపు నగదును జిల్లా ట్రెజరీలలో ఉంచాలన్నారు.అలాగే 10 లక్షల రూపాయల దాటిన నగదును ఇన్ కమ్ టాక్స్ అధికారులకు సమాచారం ఇవ్వా లన్నారు.తనిఖీలలో పట్టుబడ్డ నగదును 24 గంటల్లోగా డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ ముందు ఉంచి వాటికి ఆధారాలు ఉంటే నగదు తిరిగి ఇవ్వాలన్నారు. తనిఖీలలో పట్టుబడ్డ నగదుకు ఆధారాలు లేనట్లయితే పోలీస్ అధికారులు ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేసి అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. చెక్ పోస్ట్ లలో పట్టుబడ్డ నగదును24గంటల్లో గా నిర్ధారించి సంబంధిత వ్యక్తులకు ఇవ్వాలన్నారు. సీజ్ చేసిన నగదును ఇవ్వడంలో ఆలస్యం చేసి ప్రజలను ఇబ్బందులు గురి చేస్తే చర్యలు తప్పు అని అధికారులను ఆదేశించారు. సి విజిల్ యాప్ లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు. ఈనెల10వ తేదీ నుండి అన్ని నియోజకవర్గాల్లో స్టాటిక్ సర్వేలేన్స్ టీమ్స్ చురుకుగాపని చేయాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్.పి కె .ఆరిఫ్ హాఫీస్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ జిల్లా రెవిన్యూ అధికారి ఎస్ .లవన్న, నోడల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి

వాస్తవ తెలంగాణ న్యూస్: మార్చి 23 తేదీన సూర్యాపేట జిల్లాలోని జర్నలిస్టులను కించపరుస్తు ఐఎమ్ఏ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ బుధవారం (10.04.2024) జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఐక్య కార్యచరణ కమిటీ నిర్ణయించనైనది. 7.ఏప్రిల్ 2024 న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు ఐ.ఎం. ఏ ప్రతినిధులుగా వచ్చిన డా, ఊర రామమూర్తి,డా, శ్రీనివాస్ రెడ్డి, డా,,డి.ఆనంద్ వచ్చి విలేకరుల పట్ల అసత్య ఆరోపణలు చేసిన తీరును తప్పుగా అంగీకరిస్తూ, ఐ .ఎం. ఏ కమిటి ఆధ్వర్యంలో క్షమాపణ కోరుతూ, ఆదివారం సాయత్రం 5 గంటల వరకు ప్రకటన చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పిన తీరు యదార్థం. ప్రకటన చేస్తామని చెప్పి 24 గం,,గడిచిన చర్చల ప్రక్రియ లో భాగంగా ప్రకటన చేయక పోవడంతో, తమ కార్యచరణ ను జర్నలిస్టులు ఐక్య వేదిక కొనసాగించాలని నిర్ణయించనైనది. వైద్యుల తీరుకు నిరసనగా ప్రజలు,ప్రజా తంత్ర వాదులు మద్దతు తెలపాలని,జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి.

# రామన్నపేటలో బూర నర్సయ్య ఇంటింటి ప్రచారం



రామన్నపేట – వాస్తవ తెలంగాణన్యూస్ : మండలంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య ఆధ్వర్యంలో సోమవారం రామన్నపేట మండలంలో ఇంద్రపాలనగరం, బోగారం సిరిపురం రామన్నపేట మండల కేంద్రంలో వివిధ కుల సంఘ నాయకులను యువజన సంఘం నాయకులను మహిళా సంఘం నాయకులను మరియు ఓటర్లను కలిసి నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధానమంత్రి చేయాలని కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ సీనియర్ నాయకులు దాసరి మల్లేశం రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతశెట్టి రవీందర్ జాతీయ చేనేత సెల్ డైరెక్టర్ కర్నాటి ధనుంజయ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏల చంద్రశేఖర్ నకిరేకల్ అసెంబ్లీ కో కన్వీనర్ మాదూరి ప్రభాకర్ జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ పిఎసిఎస్ డైరెక్టర్ కనికటి వెంకటేశ్వర చారి జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య దావనూరు వెంకటేశం డోగిపర్తి సుభాష్ మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ మిర్యాల రాజకుమార్ యువమోర్చా మండల అధ్యక్షులు జంగిలి కోటిలింగం ,ఓబీసీ మండల అధ్యక్షులు రాపోలు నరేష్ మరియు జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రామన్నపేట ఎంపీపీ ఎన్నిక

రామన్నపేట – వాస్తవ తెలంగాణన్యూస్ : మండలంలోని ఎంపీపీ ఎన్నిక సోమవారం రోజు ప్రశాంతంగా ముగిసింది. సిపిఎం సభ్యుడు



ఎంపీటీసీ బడుగు రమేష్ ప్రతిపాదించగా కాంగ్రెస్ పార్టీ సభ్యుడు ఎండి రేహాన్ బలపరచడంతో ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవం జరిగింది. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన పూస బాలమ్మణీ తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతనంగా ఎన్నికైన ఎంపీపీ పూస బాలమణి నీ శాలులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాకూబ్ నాయక్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు ఎండి రేహాన్ , వనం హర్షిని చంద్రశేఖర్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గోగు పద్మ సత్తయ్య ,మాదూరి జ్యోతి రామచంద్రన్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, బడుగు రమేష్ , ఏనుగు పుష్పలత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి నాయకులు గంగుల వెంకటరాజీ రెడ్డి, కునూరి సాయికుమార్ గౌడ్, గుత్తా నర్సింహారెడ్డి,గంగుల కృష్ణారెడ్డి, మేడి రవిచంద్ర, వనం చంద్రశేఖర్, ఎండి జెమురుద్దీన్, పున్న రమేష్ ,కోండ బుచ్చిబాబు గౌడ్,నల్ల వెంకటరెడ్డి, ఎర్ర శేఖర్, నోముల ప్రవీణ్, ఎండి అక్రమ్, కక్కిరేణి విజయ్, కొండ శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు సూర్యాపేట టౌన్

ఏప్రిల్ 08( వాస్తవ తెలంగాణ న్యూస్) : డిగ్రీ చదువుకునే విద్యార్థినులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యొక్క పూర్వ చరిత్ర రెడ్ క్రాస్ మెంబర్గా ఉంటూ సాటి మానవులకు ఏ విధంగా సహాయం చేయాలి మరియు రెడ్ క్రాస్ యొక్క ప్రాముఖ్యత గురించి తోట శ్యామ్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ బైరు రమేష్ గారు విద్యార్థినులకు ట్రైనింగ్ ఇస్తూ రెడ్ క్రాస్ యొక్క ఉద్యమ చరిత్ర మరియు రెడ్ క్రాస్ ప్రాదేశిక సూత్రాలు మానవత్వము నిష్పక్షపాతము తటస్థత స్వాతంత్ర స్వచ్ఛంద సేవ ఐక్యత విశ్వజనేత గురించి విద్యార్థినిలకు కులం కుశంగా వారికి చెప్పడం జరిగింది అదేవిధంగా సామాజిక మరియు అత్యవసర స్పందన లో మనకు విద్యార్థినులకు తప్పనిసరి అత్యవసర పరిస్థితిలో ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా తోటి మానవులను రక్షించాలి అదేవిధంగా పాముకాటు గురైనప్పుడు ఏ విధంగా రక్షించాలి వరదలు వచ్చినప్పుడు మరి భూకంపాలు వచ్చినప్పుడు ఏ విధంగా రక్షించాలని అన్ని విషయాలపై బైర%బ% రమేష్ గారు స్వచ్ఛంద సామాజిక సేవ కార్యకర్తగా సర్వ్ ట్రైనింగ్ సోషల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాలంటీర్లుగా తయారు కావడానికి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం



జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ పర్సన్ ఇరిగి కోటేశ్వరి తోట శ్యామ్ ట్రైనర్ బైరు రమేష్ కారింగుల రమేష్ తో పాటుగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి శైలజ వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కె జాకీర కెమిస్ట్రీ లెక్చరర్ కీర్తి దేవి 600 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది . ఈరోజు నుంచి విద్యార్థినిలకు రెడ్ క్రాస్ మెంబర్స్ గా %మీాఖ% ను ప్రిన్సిపాల్ మేడం గారికి తోట శ్యామ్ మరియు బైరు రమేష్ అందించడం జరిగింది.

# విశ్వనాథ ఆలయానికి వెండి దాలాపాత్ర బహుకరణ



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 08 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన విశ్వనాథ స్వామి ఆలయానికి ఏ టు జెడ్ షాపింగ్ మాల్ అధినేత కొత్తా శివ రమాదేవి దంపతులు వెండి దాలాపాత్రను బహుకరించారు. సోమవారం నాడు ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మకు దాలాపాత్రను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ మాట్లాడుతూ విశ్వనాథ ఆలయం నందు ప్రతి సోమవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అత్యంత మహిమాన్వితమైన శివాలయాన్ని దర్శించి భక్తులు స్వామి వారి అనుగ్రహం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు.

# క్రోధి మరింత జనరంజకంగా సాగాలి ఇమ్మడి సోమ నరసయ్య

**జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు**

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 08( వాస్తవ తెలంగాణ న్యూస్) : శ్రీ క్రోధి నామ సంవత్సరం మరింత జనరంజకంగా సాగాలని జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ని సమపాళ్లలో పెట్టిస్తున్న పరుగులకు క్రోధి తోడు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కోటి ఆశలతోడ శత కోటి పైబడి జనులు క్రోధి కు స్వాగతం పలుకుతున్న శుభవేళ కోయిల గొంతులు కుహు కుహు మంటూ స్వాగతం పాడుచుండగ.. షడ్రుచుల ప్రసాదం నైవేద్యం సమర్పిస్తున్న తొలి ఘడియల్లో ఉగాది పర్వదినోత్సవాన్ని జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్యం శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**
**జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో సోమవారం సాయిబాబా ఫంక్షన్ హల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో పెద్ద ఎత్తునా ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర ఆరోగ్యం శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యత ప్రవిత్ర మైనది అన్ని సమాజం లో ప్రతి ఒకరిని సుఖ సంతోషం గా ఉంచాలి అని అల్లను ప్రార్థిస్తున్నా మన్నారు,శాంతి కి రంజాన్ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ గారు, పీసీసీ సభ్యులు శంకరయ్యాస్వమి, మాజీ సర్పంచ్ అప్పారావు షేట్కార్ ,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శివ రాథోడ్,ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ కోప్షన్ సభ్యులు రషీద్ గారు, నారాయణాఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్,నారాయణాఖేడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తహిర్ అలీ గారు, సద్దాం,ఎస్టీ నాయకులు రమేష్ చౌహాన్, బియేస్ విర్ శెట్టి,మూతజ్ మాజీ ఎంపీటీసీ, రషీద్, మొహిద్దీన్, భారీ షెట్, సుల్తాన్ షెట్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





రామన్నపేట – వాస్తవ తెలంగాణన్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జేపీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతోటి గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూసబాలమణీ బాల నర్సింహా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎంపీటీసీలు ఎండి రేహాన్ , వనం హర్షిని చంద్రశేఖర్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గోగు పద్మ సత్తయ్య ,మాదూరి జ్యోతి రామచంద్రన్ , ఏనుగు పుష్పలత, నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, కునూరి సాయికుమార్ గౌడ్, పూస బాలకృషన్, గుత్తా నర్సింహారెడ్డి, బత్తుల కృష్ణ, గంగుల కృష్ణారెడ్డి, మేడి రవిచంద్ర, వనం చంద్రశేఖర్, ఎండి జెమురుద్దీన్, పున్న రమేష్ ,కోండ బుచ్చిబాబు గౌడ్,నల్ల వెంకటరెడ్డి, ఎర్ర శేఖర్, నోముల ప్రవీణ్, ఎండి అక్రమ్, కక్కిరేణి విజయ్, కొండ శేఖర్ గౌడ్, నాజర్ ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన పంచాంగ పుస్తక ఆవిష్కరణ



రామన్నపేట – వాస్తవ తెలంగాణన్యూస్ : శ్రీ క్రోధి నామ సంవత్సర జ్ఞాన గౌరీ పంచాంగ పుస్తక ఆవిష్కరణ రామన్నపేట మండలంలోని ఎల్లంకి గ్రామంలో పద్మ శ్రీ డా,,కూరెళ్ళ విఠలాచార్య ఆచార్య కూరెళ్ల గ్రంధాలయం లో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చిన్న నారాయణపురం ,పంచాంగ కర్త బ్రహ్మ శ్రీ బెతోజు సత్యనారాయణ శాస్త్రి , శ్రీ క్రోధి నామ సంవత్సర సందర్భంగా శుభాశీస్సులు అందజేశారు. అనంతరం పద్మశ్రీ డా,, కూరేళ్ళ విఠలాచార్యాను సన్మానించారు... ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,వివిధ గ్రామాల పురోహితులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ మండల నూతన మీసేవ కమిటీ ఎన్నిక

**-మీసేవ కమిటీ అధ్యక్షునిగా మీర శ్రావణ్**

ఆర్మూర్ ఏప్రిల్ 08 వాస్తవ తెలంగాణ న్యూస్ :సోమవారం నాడు ఆర్మూర్ మండల మీసేవ నిర్వాహకులు మీటింగ్ నిర్వహించుకుని నూతన ఆర్మూర్ మండల మీసేవ కమిటీని ప్రకటించుకోవడం, ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. ఆర్మూర్ మండల అధ్యక్షునిగా మీర శ్రావణ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే శాలువాతో సన్మానించడం జరిగింది కార్యదర్శిగా మీసాల సురేష్, క్యాషియర్ పుట్ట నవీన్ ,సలహాదారులుగా జీకే మనోజ్, ప్రధాన కార్యదర్శి శ్రీరాం విజయ్, వైస్ ప్రెసిడెంట్ బాలీక్, కార్యవర్గ సభ్యురాలు స్వప్న, కార్యవర్గ సభ్యులు సాబేర్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు పొట్టి సందర్భంగా మీసేవ ఆర్మూర్ మండల అధ్యక్షులు మీరు శ్రవణ్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆర్మూర్ మండల మీసేవని నిర్వహాకులందరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే మీ సేవ నిర్వాహకులకు సంబంధించిన ఎలాంటి సమస్యలకైనా ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మొహమ్మద్ షాహిద్, జిల్ల నాయకులు పొన్న శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.





# క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా ట్రెడిషనల్ డే వేడుకలు



ఆర్మూర్ ఏప్రిల్ 8 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని ట్రెడిషనల్ డే లో భాగంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఉగాది సంబరాలను పురస్కరించుకుని సాంప్రదాయక రోజు ఆచరణలను జరుపుకోవటంతో తమ ఆచార వ్యవహారాలను నేమరేసుకున్నరు. మొదటిగా గంగామోహన్ అనే విద్యార్థి ఉగాది గోప్పతనాన్ని, పండుగా రోజు తీసుకునే తీపి, వగరు, చేదు, కారం, ఉప్పు మరియు పులుపు అనే షడ్రుచుల పచ్చడిని కష్టం, దుఃఖం, సుఖం, సంతోషం మరియు అన్ని అవరోధాలను దాటేసుకుంటు జీవితంలో బాగా రాణించాలని వివరించారు. కళాశాల బిఎస్ %ఛ% ఎచ్ హెచ్ ఓ డి స్వప్న చక్కని కవితతో వికసించే పరిమళ భరితమైన పువ్వులు చివరకు భగవంతుని సన్నిధిని చేరుకోవాలని ఆశిస్తయని వివరించి అలాగే విద్యార్థులు గొప్ప ఆశయాలను కలిగి ఉండాలని తెలియజేస్తూ విద్యార్థులను ముగ్దులుగా చేశారు. డాక్టర్ ఎం సుధాకర్ తెలుగు భాష గోప్పతనాన్ని అలాగే ఉగాది నామాలను మన భారత దేశంలో వివిధ రాష్ట్రాల వారూ ఎలా పిలుస్తారు అనే విషయాలను, తెలుగు సినిమా భాషనే కాకుండా అందరూ తెలుగులో రాయటం చదవటం నేర్చుకోవాలని, ఒక బాషా చెప్పే వారు తగ్గితే, ఆ సంస్కృతి అంతరించే దశకు చేరుకునే విషయాన్ని వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.కె. పాండే మన సంప్రదాయాలను ఆహారపు అలవాట్లను సంప్రదాయం లో ఉన్న మంచి అలవాట్ల గురించి వివరించారు. కళాశాల సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్ తెలుగు వారు ఎంత ఉదార స్వభావులో చెప్పి ఏ దేశం వెళ్ళినా తెలుగు భాష ను సంస్కృతిని మరవ కూడదు. విద్యార్థులు చదువుతో పాటుగా సంస్కృతి ఆచారవ్యవహారాలు పాటించాలని, భారతదేశ ఖగోళ గణన (పంచాంగం) ఎంత గొప్పదో వివరించారు. అన్ని శాస్త్రాలకు పుట్టినిల్లు మన భారతదేశం కాబట్టే విశ్వ గురువు భారత్ గా అన్ని దేశాలు ముక్త కంఠం తో చెప్పకనే చెప్పారు. సి ఎస్ ఈ హెచ్ ఓ డి లక్ష్మణ్, ఎం ఇ సి హెచ్ ఓ డి ఎ. కిరణ్ కుమార్, సివిల్ హెచ్వోడి రాజ్ కుమార్, ఈ ఈ ఈ హెచ్ ఓ డి సుభాష్, ఎంబీఏ హెచ్వోడి ఎం సుధాకర్, డిప్లొమా కోఆర్డినేటర్ సుజిత్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో సిఎస్సీ ఫ్యాకల్టీ శనిగరం విద్య, సీఎచ్ ప్రతిమ, ఎన్ ఎస్ ఎస్ పిఓ శివరాజ్ సహాయ సహకారాలు అందించారు విద్యార్తుల బృందం ఆట పాటలతో నృత్యాలతో చాలా ఆనందించారు.

# ఉగాది, రంజాన్ పండుగల పూటా ప్రజలు పస్తులు ఉండేలా వైసీపీ రాష్ట్రాన్ని నాశనం చేసింది.





**-నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నెల్లూరు సిటీ నియోజకవర్గం 16వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, పొంగూరు నారాయణ గార్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నెల మొదలయ్యి 8 రోజులు గడచినప్పటికీ ఇప్పటికీ అనేకమంది ఉద్యోగులకు, పెన్షన్ దారులకు జీతాలు పడలేదని, ఈ నెలలో ఉగాది, రంజాన్ పండుగల సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ పస్తులు ఉండే పరిస్థితిలో అనేకమంది ఉన్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగయ్యేందుకు వైసీపీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా, అడ్డగోలు అప్పులకు వెళ్ళడం వల్లనే పరిస్థితులు ఇలా దాపురించాయని అన్నారు. రానున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంలో ఇటువంటి పరిస్థితులు ఉండవని, రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లగలిగే ఆలోచనలు చంద్రబాబునాయుడు గారు ఎలా చేయగలరో ప్రజలందరికీ తెలుసని అన్నారు. నెల్లూరులో ఏ గడప తొక్కుతున్నా వీపీఆర్ గారికి, నారాయణ గారికి అపూర్వ ఆదరణ దక్కుతుందని, ఇరువురూ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నాలుగు రోజులు వర్షాలు.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ**

తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అదే సమయంలో పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం ఖమ్మం, సూర్యపేట, జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలు వీస్తాయన్న పేర్కొంది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు పడుతాయని చెప్పింది. మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందన్న వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028